


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 316, పేజీలు - 08

సోమవారం, ఏప్రిల్ 7, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## వైభవంగా భద్రాద్రి సీతారాముల కల్యాణం

- సీఎం రేవంత్ పట్టువస్త్రాల సమర్పణ
- సీఎం హెూదాలో తొలిసారి భద్రచాలానికి రేవంత్ రెడ్డి
- వేలాదిగా తరలివచ్చిన రామ భక్తులు



**భద్రాచలం (ప్రశ్న న్యూస్)** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఆకాశమంత పందిరి భూదేవంత అరుగుపై మంగళవాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్ఛరణలు, రామ భక్తుల జయజయ ధ్వనాల మధ్య అభిజిత్ లగ్నంలో సరిగ్గా మధ్యాహ్నం 12.13 గంటలకు భద్రాద్రి సీతారాముల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. మిథిలా స్టేడియంలోని మిథిలా మండపంలో జరిగిన భద్రాద్రి రామయ్య పెళ్లిని తిలకించడానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశ, విదేశాల నుంచి వేలాదిగా భక్తుల తరలివచ్చారు. మిథిలా స్టేడియంలో ఉదయం 10:30 గంటలకే కల్యాణ ఘట్టం ప్రారంభమైంది. మధ్యాహ్నం 12.30 గంటల వరకు కల్యాణ క్రతువు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలు మార్మోగుతుండగా అభిజిత్ లగ్నం సమీపించగానే 12.03 నిమిషాలకు జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని సీతారాములవారి శిరస్సుపై ఉంచారు. ఇది శుభ ముహూర్తం కాగా జగత్ కల్యాణ శుభ సన్నివేశం ఆవిష్కృతమైంది. ఆ తర్వాత మధ్యాహ్నం 12.13 నిమిషాలకు రామయ్య సీతమ్మ మెడలో మాంగళ్య దారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక ఆ తర్వాత బ్రహ్మ బంధనం వేశారు. దీన్ని బ్రహ్మముడి అని కూడా అంటారు.
చతుర్వేదాలతో నూతన దంపతులకు ఆశీర్వచనం పలికారు. సాధారణంగా కల్యాణంలో రెండు సూత్రాలు ఉంటాయి. భద్రాద్రి సీతారామ కల్యాణంలో మాత్రం మూడు సూత్రాలు ఉంటాయి. భక్త రామదాసు ఎంతో వాత్సల్యంతో తయారు చేసిన పతకాన్ని కలిపి మూడు సూత్రాలను సీతమ్మవారికి ధరింపజేశారు. సీతా రాముల కల్యాణ క్రతువును చూసేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. శ్రీరామ నామస్మరణతో భద్రాచలం వీధులు మార్మోగాయి. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హెూదాలో తొలిసారిగా భద్రాచలం



రామయ్య ఆలయానికి వచ్చారు. సీఎం దంపతులు రామయ్యకు ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరపున కూడా పట్టు వస్త్రాలు స్వామి వారికి సమర్పించారు. ఈ కల్యాణ వేడుకలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు, తుమ్మల నాగేశ్వరరావు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, సీఎస్ శాంతి కుమారి, పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు.

## రామేశ్వరంలో నూతన శకం

- ప్రధాని మోదీ చేతుల మీదుగా పాంబన్ బ్రిడ్జ్ ప్రారంభం



**చెన్నై (ప్రశ్న న్యూస్)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం తమిళనాడులోని రామేశ్వరంలో ఒక చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టారు. ఆయన భారతదేశపు మొట్టమొదటి నిలువుగా ఎత్తగల రైలు సముద్ర వంతెన అయిన నూతన పాంబన్ వంతెనను లాంఛనంగా ప్రారంభించారు. ఈ వంతెన రామేశ్వరం ద్వీపాన్ని ప్రధాన భూభాగంతో అనుసంధానిస్తుంది. ఇది ప్రాంతీయ అభివృద్ధికి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలువనుంది. మూడు రోజుల థాయ్‌లాండ్, శ్రీలంక పర్యటలను ముగించుకుని ఈ ఉదయం భారత్‌కు చేరుకున్నారాయన. శ్రీలంక నుంచి భారత నౌకాదళానికి చెందిన ఎంఐ 17 ఛాపర్‌లో నేరుగా రామేశ్వరానికి వచ్చారు. మండపం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ల్యాండ్ అయ్యారు. కేంద్రమంత్రులు అశ్విని వైష్ణవ్,

2లో..

## సామాన్యుడి ఇంట సన్నబియ్యంతో రేవంత్ భోజనం

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- సారపాకలో ఓ సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంటికి విచ్చేసిన ముఖ్యమంత్రి
- ఆ గ్రామస్తుడి ఇంట సహపంక్తి భోజనం
- పేదవాడి కళ్లల్లో ఆనందం చూశానంటూ ట్వీట్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించారు. శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవానికి తన కుటుంబసభ్యులతో సారపాక లోని బీపీఎల్ హెలిపాడ్ లో 11 గంటలకు విచ్చేశారు. భద్రాచలంలో నిర్వహించిన

2లో..

## అమెరికా టారిఫ్‌లతో నష్టపోతున్నాం

- అండగా నిలవాలంటూ కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు, వేస్తున్న కొత్త టారిఫ్ లతో భారత్ సహా పలు దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. ట్రంప్ చేస్తున్న టారిఫ్ వార్ ఆంధ్రప్రదేశ్ మీద పడింది. అమెరికా సుంకాల కారణంగా ఏపీలో ఆక్వారంగం నష్టపోతోందని, అండగా నిలవాలని కోరుతూ కేంద్రం సాయం కోరారు ఏపీ సీఎం చంద్రబాబు. అమెరికా సుంకాల కారణంగా నష్టపోతున్న ఆక్వారంగానికి అండగా నిలవాలని కేంద్ర పీయూష్ గోయల్‌కు చంద్రబాబు లేఖ రాశారు. అమెరికా విధిస్తున్న సుంకాల నుంచి ఆక్వా ఉత్పత్తులకు మినహాయింపు పొందేలా ప్రయత్నాలు చేయడం ద్వారా రైతులను ఆదుకోవాలని కేంద్రమంత్రిని కోరారు. ఆంధ్రప్రదేశ్ జీడీపీలో మత్స్య రంగం కీలక భూమిక పోషిస్తుందని, ఆక్వా రైతులకు సంక్షోభ సమయంలో అండగా నిలవాలని పీయూష్ గోయల్ కు రాసిన లేఖలో సీఎం చంద్రబాబు కోరారు.

**- కేంద్రానికి రాసిన లేఖలో సీఎం చంద్రబాబు ప్రస్తావించిన అంశాలు**

భారతదేశం నుంచి వెళ్లే సముద్ర ఆహార ఎగుమతులపై అమెరికా ప్రభుత్వం 27 శాతం దిగుమతి సుంకం విధించింది. కాగా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం నుంచి అమెరికాకు 2.55 బిలియన్ల డాలర్ల విలువైన సముద్ర ఆహార ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. వీటిలో రొయ్యలే 92 శాతం వాటాను కలిగి ఉన్నాయి.

2లో..

## ప్యాకర్స్ అండ్ మూవర్స్ పేరుతో గంజాయి పనులు

- కోటి రూపాయల గంజాయి స్వాధీనం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్యాకర్స్ అండ్ మూవర్స్ ముసుగులో గంజాయి రవాణా చేస్తున్న ముఠాను హైదరాబాద్‌లోని షామీర్‌పేట్ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. శనివారం రోజున ఔటర్ రింగ్ రోడ్డు వద్ద ఈ ముఠా పోలీసులకు పట్టుబడింది. ఇంటి సామాన్లు తరలిస్తున్నామన్న పేరుతో అక్రమంగా గంజాయిని తరలిస్తున్నారు. ఈ ముఠా ఒడిషా నుంచి హర్యానాకు గంజాయిని తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను సైబరాబాద్ పోలీసులు మీడియాకు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం

2లో..

## వైఎస్ భారతికి పదవి.?

- వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే ఛాన్స్ జగన్ కు ఉంటుందా.?



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైసీపీ అధినేత జగన్ కు పెద్ద సమస్య వచ్చిపడిందంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీ చేసే అవకాశం ఉండకపోవచ్చని అంటున్నారు. ముఖ్యంగా న్యాయవాది, వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సన్నిహితుడిగా ముద్రపడిన ఉండవల్లి అరుణ్ కుమార్ ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎందుకంటే జగన్ పై ఉన్న కేసులు తుది దశకు చేరుకున్నాయి. వీటితో పాటు కొత్త కేసులు కూడా మెడకు చుట్టుకునే అవకాశముంది. 2014 కు ముందు నమోదయిన క్విడ్ ప్రోకో కేసుల్లో ఇంకా తీర్పు వెలువడలేదు. దీంతో పాటు తాజాగా మద్యం కేసు కూడా మెడకు చుట్టుకునే అవకాశముందన్నది ఉండవల్లి అరుణ్ కుమార్ అభిప్రాయంగా ఉంది. క్విడ్ ప్రోకో కేసులో జగన్ కు శిక్షపడితే ఇక 2029 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదని ఆయన చెబుతున్నారు.

2లో..

## ఒక దశాబ్దపు వృద్ధిని ఒకే ఏడాదిలో దెబ్బతీశారు

- దటీజ్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖ గడిచిన పది సంవత్సరాల్లో (కోవిడ్ మినహాయించి) వార్షిక వృద్ధిరేటు 25.62 శాతం సాధించిందని మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. అయితే రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక, 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో ఈ శాఖ ఆదాయంలో 1.93 శాతం తగ్గుదల నమోదవడం వారి అనాలోచిత నిర్ణయాలకు నిదర్శనం అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు హైదరాబాద్ ప్రతిష్ఠను దెబ్బతీసే ముఖ్య కారణాలు ఆయన వెల్లడించారు.

- హైడ్రా పేరుతో పేద,మధ్య తరగతి ఇండ్లు కూల్చడం.

- మూసీ రివర్ ఫ్రంట్ అంటూ నగర అభివృద్ధిపై బుల్డోజర్ ఎక్కించడం.

2లో..

## పోరాటం ఇంకా మిగిలే ఉంది

- కంచ గచ్చిబౌలి, హెచ్‌సీయూ పరిరక్షణకు కేటీఆర్ పిలుపు
- పర్యావరణం ప్రమాదంలో పడిందని ఆందోళన
- ప్రభుత్వం పర్యావరణంపై దాడి చేస్తోందని విమర్శలు
- భూముల అమ్మకం రద్దు చేయాలని డిమాండ్
- హెచ్‌సీయూ తరలింపు బెదిరింపులను ఖండిస్తున్నట్టు వెల్లడి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణ కోసం విద్యార్థులు చేస్తున్న పోరాటం అపూర్వమైందిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభివర్ణించారు. విద్యార్థులు చేస్తున్న నిస్వార్థ పోరాటాన్ని తక్కువ చేసే కుట్రను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విద్యార్థుల ఉద్యమంపై అపవాదులు వేస్తూ, పోరాట ఉద్దేశాన్ని తప్పుదోవ పట్టించే కుట్ర పన్నుతోందంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సంచలన లేఖ రాశారు కేటీఆర్. రెండు పేజీల లేఖ

2లో..



## తమిళంలో సంతకం పెట్టడం నేర్చుకోండి

-ప్రధాని మోదీ సంచలనం వ్యాఖ్యలు



**చెన్నై (ప్రశ్న న్యూస్)** తమిళనాడు పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశంలోనే మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సీ బ్రిడ్జిని ప్రారంభించారు. తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో రూ.535 కోట్లతో అధునాతన సాంకేతిక విధానంతో నూతనంగా ఈ బ్రిడ్జిని నిర్మించారు. బ్రిడ్జి ప్రారంభోత్సవం అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో

2లో..

## నీటి వాటాలపై ఏపీతో అమితుమీ

- సుదీర్ఘకాలంగా తెలంగాణ, ఏపీ మధ్య నీటి వాటాలపై వివాదం
- సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ తో మంత్రి ఉత్తమ్ భేటీ
- అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కృష్ణా జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్‌తో నెలకొన్న వివాదంపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఏపీ తన వాటాకు మించి నీటిని వాడుకుంటుందనే ఆరోపణల నేపథ్యంలో, కృష్ణా ట్రిబ్యునల్‌లో గట్టిగా వాదనలు వినిపించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌తో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా చర్చలు జరిపారు. హైదరాబాద్‌లోని

2లో..

## జాతీయ రహదారి ప్రాజెక్టుల నిర్మాణానికి సహకరించండి

- రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రికి లేఖ రాశారు. రాష్ట్రంలోని వివిధ జాతీయ రమదారి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 నుంచి ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మరో 2500 కిలోమీటర్లకుపైగా జాతీయ రహదారులను నిర్మించిందన్నారు. ఇది రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వ నిబద్ధతను సూచిస్తుందన్నారు. ప్రస్తుతం రూ. 12,619 కోట్ల వ్యయంతో 691.52 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న లేదా నిర్మించబడుతున్న 16 జాతీయ రహదారి ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని కిషన్ రెడ్డి తన లేఖలో తెలిపారు. ఈ ప్రాజెక్టులకు మొత్తం 1,550.529 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇప్పటి వరకు 904.097 హెక్టార్ల భూమినే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి

2లో..

# రామేశ్వరంలో నూతన శకం

ఎల్ మురుగన్, తమిళనాడు గవర్నర్ ఆర్ ఎన్ రవి, కొందరు మంత్రులు ఆయనకు సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం పాంబన్ బ్రిడ్జి వద్ద ఏర్పాటుచేసిన వేదిక వద్దకు చేరుకున్నారు. రిమోట్‌తో ఈ వంతెనను ప్రారంభించారు. ఆ వెంటనే– ఆ వంతెన వర్టికల్‌గా 72 మీటర్ల ఎత్తుకు వెళ్లింది. నౌకలు రాకపోకలు సాగించడానికి ఈ ఏర్పాటు చేశారు. మొత్తం 8,300 కోట్ల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మోదీ ప్రారంభించారు. తాంబరం– రామేశ్వరం ఎక్స్‌ప్రెస్‌కు జెండా ఊపారు. వాలాజపేట– రాణిపేట, విల్లుపురం– పుదుచ్చేరి, పూండియాన్‌కుప్పం– సత్యనాథపురం, చోళపురం– తంజావూరు సెక్షన్ల మధ్య నాలుగు లేన్ల జాతీయ రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ ఉదయం వరకు శ్రీలంక పర్యటనలో ఉన్నారు ప్రధాని మోదీ. ఆ దేశాధ్యక్షుడు అనుర కుమార దిస్సనాయకెతో కలిసి చారిత్రాత్మక జయశ్రీ మహాబోధి ఆలయాన్ని సందర్శించారు. అనూరాధపురం రైల్వే స్టేషన్ కొత్తగా అందుబాటులోకి తీసుకొచ్చిన అత్యాధునిక రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థ, మహో– ఒమన్‌థాయ్ రైల్వే లైన్‌ను ప్రారంభించారు. అక్కడి నుంచి నేరుగా రామేశ్వరానికి వచ్చారు ప్రధాని. తాంబరం– రామేశ్వరం ఎక్స్‌ప్రెస్ మొట్టమొదటి సారిగా దీని మీదుగా రాకపోకలు సాగించనుంది. సాయంత్రం 6:10 నిమిషాలకు తాంబరం నుంచి బయలుదేరే నంబర్ 16103 ఎక్స్‌ప్రెస్ మరుసటి రోజు తెల్లవారు జామున 5:40 నిమిషాలకు రామేశ్వరం చేరుకుంటుంది. మళ్లీ సోమవారం సాయంత్రం రామేశ్వరం నుంచి బయలుదేరే నంబర్ 16104 రైలు ఆ మరుసటి రోజు తెల్లవారు జామున 3:45 నిమిషాలకు తాంబరం స్టేషన్‌కు చేరుకుంటుంది. చెంగల్పట్టు, విల్లుపురం, తిరుప్పదిపులియూర్, చిదంబరం, మైలాడుథురై, తిరువారూర్, తిరుత్తురైపూండి, పట్టుకోట్టై, అరంథంగి, కారైకుడి, శివగంగ, మనమధురై, పరమక్కుడి, రామనాథపురం మీదుగా ఈ రైలు రాకపోకలు సాగిస్తుంది.

# సామాన్యుడి ఇంట సన్నబియ్యంతో రేవంత్ భోజనం

సీతారాముల కళ్యాణోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అనంతరం పర్యటనలో భాగంగా సన్న బియ్యం లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేశారు. బూర్గంపాడు మండలం సారపాకలో ఉంటున్న బూరం శ్రీనివాస్ ఇంటికి వెళ్లి అక్కడే భోజనం చేశారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల కూడా భోజనం తిన్నారు. అనంతరం ఆ కుటుంబం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు అసలు తీసుకునేందుకు ఆసక్తి చూపేవాళ్లం కాదని ఇప్పుడు ఈ బియ్యం తినేందుకు ఉపయోగంగా ఉందని లబ్దిదారుడు సీఎం రేవంత్ రెడ్డికి తెలిపారు. సన్నబియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాలపైనా సీఎం ఆరా తీశారు. సీఎంను చూడటానికి వచ్చిన మహిళలతోనూ ఆయన కాసేపు ముచ్చటించారు. ఉచిత బస్సు ప్రయాణం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని మహిళలు సీఎం రేవంత్ రెడ్డితో చెబుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఉగాది పండగ కానుకగా తెలంగాణ సర్కార్ గత వారం సన్నబియ్యం పథకం ప్రారంభించింది. రాష్ట్రంలో ఉన్న లబ్దిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం ఇస్తోంది ప్రభుత్వం. సూర్యాపేట జిల్లాలోని హుజూర్ నగర్ లో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

## అమెరికా టారిఫ్‌లతో

# నష్టపోతున్నాం

అమెరికా దేశానికి రొయ్యల ఎగుమతిలో కీలకమైన భారతదేశంపై 27 శాతం దిగుమతి సుంకం కారణంగా ఆక్వా రైతాంగం తీవ్రంగా నష్టపోతుంది. ఈక్వెడార్ వంటి ఎగుమతిదారులపై కేవలం 10 శాతం పన్ను మాత్రమే అమెరికా విధించింది. ఇది భారతదేశానికి పరోక్షంగా నష్టం చేయడంతో పాటు వారికి అనుకూలంగా మారుతోంది. మన దేశ ఎగుమతిదారులు ఇప్పటికే 5.77 శాతం కౌంటర్‌వెయిలింగ్ డ్యూటీ భారాన్ని మోస్తున్నారు. ఇలా అన్ని టాక్స్‌లను కలుపుకుని చూస్తే ఈక్వెడార్‌కు, భారతదేశానికి మధ్య సుంకాల వ్యత్యాసం దాదాపు 20 శాతం ఉంటుంది. అమెరికా విధించిన కొత్త సుంకాలు ఏప్రిల్ 5, 2025 నుండి అమల్లోకి వచ్చాయి. దీని కారణంగా అమెరికా దేశానికి వెళ్లే అన్ని ఎగుమతులపైనా ఈ భారం పడుతోంది. గతంలో వచ్చిన ఆర్డర్‌లకు అనుగుణంగా ఇప్పటికే సేకరించిన ఉత్పత్తులు ప్యాకింగ్ అయి, కోల్డ్ స్టోరేజ్ లు, పోర్టులలో ఉన్నాయి. కొత్త నిబంధనల వల్ల ఈ ఉత్పత్తులపై సైతం అమెరికా విధించిన సుంకాల భారం పడుతుంది. యూరోపియన్ యూనియన్‌లో భారతీయ ఎగుమతిదారులు 50 శాతం తనిఖీ రేట్లు, 4– 7 శాతం దిగుమతి సుంకంతో సహా నాన్–టారిఫ్ అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. కానీ వియత్నాం వంటి దేశాలు ఈయూతో వారి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ ఎఫ్టీఏ) కింద జీరో–డ్యూటీ పొందాయి. ఈ కారణంగా వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ మార్కెట్‌ను సమర్థవంతంగా ఆక్రమిస్తున్నాయి. వియత్నాం, థాయిలాండ్, జపాన్ దేశాల మార్కెట్లు భారతదేశం నుంచి సీ ఫుడ్‌ను కొనుగోలు చేసి వాటిని ప్రాసెస్ చేసి అమెరికాకు ఎగుమతి చేస్తాయి. నేడు తుది ఉత్పత్తులపై విధించిన అధిక ట్యాక్సుల వల్ల ఆ దేశాలు కూడా మనకు ఇచ్చిన ఆర్డర్లను రద్దు చేస్తున్నాయి. ఏపీలో శీతల గిడ్డంగులు కూడా నిండిపోవడంతో చేతికి వచ్చిన ఆక్వా పంట ఎక్కడ నిల్వ ఉంచాలో కూడా తెలియని గందరగోళ పరిస్థితిలో రైతాంగం ఉంది. ఇంకా పంట సిద్ధంగా ఉంది. 27 శాతం సుంకాల కారణంగా రైతుల నుండి పంట సేకరిచడం ఎగుమతిదారులు నిలిపివేశారు. ఈ పరిణామాలు ఏపీలో ఆక్వా రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయి. ఈ పరిణామాలతో ఆక్వా రైతులు, హేచరీలు, ఫీడ్ మిల్లులు, ప్రాసెసర్లు, ఎగుమతిదారులు ఇలా అందరికీ సమస్యలు వచ్చాయి. అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరిపి సుంకాల నుంచి రొయ్యలను మినహాయింపు జాబితాలో చేర్చడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరుతున్నాను. సకాలంలో మీరు దీనిపై జోక్యం చేసుకుని సమస్య పరిష్కరిస్తే ఆక్వాపై ఆధారపడి బతుకుతున్న లక్షలాది మంది జీవనోపాధిని కాపాడవచ్చు' అని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు రాసిన లేఖలో చంద్రబాబు కోరారు.

## ప్యాకర్స్ అండ్ మూవర్స్

# పేరుతో గంజాయి పనులు

ప్రదీప్ కుమార్ అనే వ్యక్తికి బొలెరో వాహనం ఉంది. ఈ వాహనంతో ప్రదీప్ ప్యాకర్స్ అండ్ మూవర్స్ పేరుతో వ్యాపారం చేస్తున్నాడు. ఈ వాహనానికి సన్నీ అనే వ్యక్తిని డ్రైవర్‌గా, మనీష్ కుమార్ అనే యువకున్ని హెల్పర్‌గా పెట్టుకున్నాడు. అయితే మార్చి 31న ప్రదీప్ కుమార్, సాహిల్ అనే వ్యక్తితో కలిసి ఒడిషా వెళ్లాడు. అక్కడ సుభాష్ అనే వ్యక్తి దగ్గర 273 కిలోల గంజాయిని రూ.1.30 లక్షలకు కొనుగోలు చేశాడు. ఆ గంజాయిని హర్యానాకు తరలించాలని చెప్పగా తెలంగాణ మీదుగా తీసుకెళ్లాలని ప్లాన్ వేశాడు. అయితే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఓటీ, షామీర్‌పేట్ పోలీసులు కలిసి ఓఆర్ఆర్ వద్ద వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో వాహనంలో దాచిన గంజాయి బయటపడింది. ఇంకేముంది ముగ్గురినీ పోలీసులు అరెస్టు చేశారు. గంజాయి తరలించడానికి ఉపయోగించిన బొలెరో వాహనంతో పాటు నిందితుల మొబైల్ ఫోన్లు, జియో డాంగిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ బయట మార్కెట్‌లో దాదాపు రూ. కోటి విలువ చేస్తుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. డీసీపీ కోటిరెడ్డి మాట్లాడుతూ "అక్రమ గంజాయి రవాణా గానీ, మాదక ద్రవ్యాల వినియోగంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఏదైనా అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా వాట్సాప్ నెంబర్ 9490617444 ద్వారా పోలీసులకు తెలియజేయాలి." అని విజ్ఞప్తి చేశారు. ప్రజలు సహకరిస్తే గంజాయి రవాణాను పూర్తిగా అరికట్టవచ్చు అని పోలీసులు తెలిపారు.

# తమిళంలో సంతకం పెట్టడం నేర్చుకోండి

ప్రధాని మోదీ ప్రసంగించారు. తమిళనాడుకు గతంలో ఎన్నడూ లేని విధంగా రైల్వే ప్రాజెక్టుల కోసం ఏడు రెట్లు నిధులు పెంచామన్నారు. 2014 వరకు రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.900 కోట్లు కేటాయిస్తే ఎన్డీఏ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే రూ.600కోట్లు కేటాయించిందని ప్రధాని మోదీ వెల్లడించారు. ప్రధాని మోదీ డీఎంకే నాయకులపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. మీరు తమిళులు అని గర్వంగా ఫీల్ అయితే కనీసం సంతకాలైనా తమిళంలో పెట్టాలని ఎద్దేవా చేశారు. ఈ మేరకు కొందరు నేతలు సంతకాలను తమిళంలో చేయకపోవడం పట్ల ప్రధాని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కనీసం వాటినైనా తమిళంలో చేయాలని ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. మరోవైపు వైద్య విద్యను తమిళ భాషలో అందించాలని, అప్పుడే తద్వారా పేదలకు ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాని మోదీ సూచించారు. తమిళ భాష, తమిళ సంస్కృతిని ప్రపంచ నలుమూలలా తీసుకెళ్లేందుకు ఎన్డీఏ ప్రఫభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఇక 21వ శతాబ్దంలో నిర్మించిన ఇంజినీరింగ్ అద్భుతం పంబన్ వంతెన అని ప్రధాని మోదీ అభివర్ణించారు. ఈ వంతెన ఆధునికీకరణ డిమాండ్ దశాబ్దాల నుంచి ఉన్న కారణంగా కొత్త బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టామన్నారు. ఇక పంబన్ వంతెన ఆవిష్కరించిన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ డుమ్మా కొట్టారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు సంబంధించి మోదీ ప్రభుత్వానికి, తమిళనాడు సర్కార్ కు మధ్య వివాదం జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని కార్యక్రమానికి సీఎం హాజరుకాకపోవడం సంచలనంగా మారింది.

# వైఎస్ భారతికి పదవి.?

### - కేసులతో ఉక్కిరిబిక్కిరి..

ప్రస్తుతం బీజేపీతో సయోధ్యగా కొనసాగిస్తున్నప్పటికీ టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ లు కూడా మోదీ సర్కార్ పై వత్తిడి తెచ్చే అవకాశముంది. ఎందుకంటే గత ఎన్నికలలోనే జగన్ కు నలభై శాతం ఓట్లు వచ్చాయి. ఇప్పటి వరకూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు పర్చకపోవడంతో కూటమి ప్రభుత్వంపై కొంత ప్రజల్లో అసహనం, అసంతృప్తి ఉంది. రానున్న నాలుగేళ్లలో సూపర్ సిక్స్ హామీలు చేసినా సహజంగా అధికారంలో ఉండే ప్రభుత్వ వ్యతిరేకత కొంత మూడు పార్టీలకు ఇబ్బందికరంగా మారుతుంది. జగన్ మాత్రం వచ్చే ఎన్నికల్లోనూ ఒంటరిగానే పోటీ చేస్తారు. ఎవరితోనూ పొత్తుకు వెళ్లరు. ఈ విషయంలో మరో అనుమానానికి తావులేదు.

### - ఏ మాత్రం తేడా కొడితే.?

ప్రస్తుతం కూటమిలో ఉన్న మూడు పార్టీలు కలసి పోటీ చేసినా ఏమాత్రం తేడా కొట్టినా ఓట్ల శాతం మారితే సీట్లు కూడా గల్లంతవుతాయి. అందుకే జగన్ పోటీ చేసే అవకాశం కోల్పోతే వైసీపీ నేతలు మానసికంగా సగం అపజయం పాలయినట్లేనన్న లెక్కలో ఉన్నారు. అదే సమయంలో ప్రజలు కూడా జగన్ కాకుంటే మరొకరు ఎవరికైనా ఇంతటి హైప్ లభించే అవకాశం ఉండకపోవచ్చన్న అంచనాలున్నాయి. అందుకే వైఎస్ జగన్ పై గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న క్విడ్ ప్రోకో కేసులలో కనీసం రెండు మూడేళ్లు శిక్షను విధించినా పోటీ చేయడానికి అనర్హత వేటు పడే అవకాశముందని కూడా ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. ఇప్పటికే ఈ కేసుల విచారణ లో వేగం పుంజుకుంది.

### - పోటీకి అనర్హత.?

ఈ నేపథ్యంలోనే ఏ మాత్రం జైలుశిక్ష పడితే ఇక జగన్ కు 2029 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశముండదన్నది ఉండవల్లి అరుణ్ కుమార్ విశ్లేషణగా ఒక టీవీ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూను బట్టి తెలుస్తోంది. అప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో వైఎస్ భారతిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాల్సి ఉంటుంది. జగన్ ను కట్టడి చేయాలన్నా, వైసీపీ నుంచి ముప్పు తప్పించుకోవాలనుకున్నా జగన్ కు శిక్షపడటం ఒక్కటే మార్గం. శిక్షపడితే ఎవరూ ఏమీ చేయకుండానే జగన్ పార్టీ సులువుగా దెబ్బతినే అవకాశాలున్నాయి. అందుకే ఈ విషయం తెలిసిన కొందరు సీనియర్ నేతలు, జగన్ కు సన్నిహితంగా ఉన్న లీడర్లతో పాటు బంధువులు కూడా పార్టీని వీడి వెళ్లారంటున్నారు. అయితే అది న్యాయస్థానంలో ఉండటంతో మరి జగన్ విషయంలో జరుగుతున్న ఈ ప్రచారం ఎంత వరకూ నిజమవుతుందన్నది చూడాలి.

# ఒక దశాబ్దపు వృద్ధిని ఒకే ఏడాదిలో దెబ్బతీశారు

– మెట్రో లైన్ ప్రణాళికల్లో అనవసర మార్పులు చేసి మౌలిక వసతుల ప్రగతిని అడ్డుకోవడం.
– రాష్ట్రానికి కీలకమైన ఫార్మా సిటీని రద్దు చేయడం వల్ల పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు కోల్పోవడం.

"ఈ తొందరపాటు నిర్ణయాల కారణంగా ఒకప్పుడు వేగంగా ఎదిగిన తెలంగాణ ఇప్పుడు వెనుకబాటుకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. బీఆర్ఎస్ హయాంలో అమలు చేసిన ప్రణాళికలను పక్కనబెట్టి, అరుదైన అవకాశాలను కోల్పోతున్నారు" అని హరీశ్ రావు విమర్శించారు. రాష్ట్రాభివృద్ధిని కాపాడుకోవాలంటే స్పష్టమైన దిశా నిర్దేశంతో మౌలిక వసతులను పటిష్ఠంగా మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సూచించారు.

### - రంగనాయక సాగర్ నుంచి నీళ్లు విడుదల

మాజీ మంత్రి హరీష్ రావు సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మండలం చౌడారం గ్రామం వద్ద బిక్క బండకు వెళ్లే కాలువ కు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నేడు రంగనాయక సాగర్ రిజర్వాయర్ నుండి బిక్క బండ గుట్టకు నీళ్ళు విడుదల చేశాం. గత ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ల్యాండ్ ఆక్విసేషన్ కోసం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును చిన్నచూపు చూస్తున్నది. ఇవ్వాళ ప్రాజెక్టులో నీళ్ళు ఉన్నాయి. రంగనాయక సాగర్ లో, కొండపోచమ్మ, మిడ్ మానేరు లో నీళ్ళు ఉన్నాయి. కక్షపూరితంగానే ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. కొత్తగా ఒక్క ఎకరం భూ సేకరణ చేయడం లేదు. కేసీఆర్ ప్రాజెక్టులు కట్టి సిస్టం అంత రెడీ చేశారు. పంపు హౌస్లు, రిజర్వాయర్లు, సబ్ స్టేషన్లు, మెయిన్ కెనాల్స్, డిస్ట్రిబ్యూషన్ కెనాల్స్ అన్ని రెడీ ఉన్నాయి. కేవలం భూ సేకరణ చేసి కాలువలు తవ్వి రైతులకు నీళ్లు ఇవ్వాల్సింది ఉంది. కానీ ఈ సంవత్సరం కాలంలో ఒక్క ఎకరా కూడా కాలేశ్వరం ప్రాజెక్టు కింద భూసేకరణ చేయలేదు. చేయకపోవడం వల్ల చాలా చోట్ల కూడా రైతులు సొంత డబ్బులు పెట్టుకొని రైతులే స్వచ్ఛందంగా కాలువలు తవ్వుకొని నీళ్లు తీసుకున్న సందర్భం ఉన్నది. కొండెంగులకుంట, బిక్కబండ రైతులు అందరూ వస్తె... స్వంత డబులతోని మిషన్లు పెట్టి.. స్వంత డబ్బులు పెట్టీ, భూ సేకరణలో నష్ట పోతున్న వారికి డబ్బులు ఇచ్చి కాలువలు తవ్వి నీళ్లు అందిస్తున్నాం.

ప్రభుత్వం ప్రేమతో పని చేయాలి కానీ కక్షతో పని చేస్తున్నది. ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడాను. పిల్ల కాలువలు తవ్వితే రైతులకు ఆయకట్టు పెరుగుతుంది. కనీసం 15 20 కోట్లు భూసేకరణ కు విడుదల చేయండి అని కోరాను. అసెంబ్లీలో కూడా కట్ మోషన్ ఇచ్చి నిరసన తెలిపాం. కాళేశ్వరం ప్రాజెక్టు అనేది ఉత్తర తెలంగాణకు వర ప్రదాయిని. కోకాకోలా ఫ్యాక్టరీ కూడా కాళేశ్వరం నీళ్లు ఉండబట్టి వచ్చింది. రైతులకు ఎంతో ఉపయోగపడుతుంది కాళేశ్వరం ప్రాజెక్టు. ప్రభుత్వం ఆలస్యం చేయకుండా కుంగిన ఒకటో రెండో పిల్లర్లను మరమ్మతులు చేసి నీళ్ళు ఇవ్వాలని కోరుతున్న. కాంగ్రెస్ వచ్చాక ఖమ్మంలోని పెద్దవాగు, సుంకిశాల, ఎస్ఎల్బీసీ సొరంగం, వట్టెం ప్రాజెక్టులు కూలిపోయాయి. కాళేశ్వరం అంటే మెగా ప్రాజెక్టు. కాళేశ్వరం ద్వారా సిద్ధిపేట నియోజకవర్గంలో 52 వేల ఎకరాలకు నీళ్లు అందిస్తున్నాం. హైదరాబాద్ లో కూర్చొని కాళేశ్వరం కూలిందని చెప్పడం కాదు. సిద్ధిపేట ఒక్కటే కాదు ఎన్నో నియోజకవర్గాలకు నీళ్ళు అందుతున్నాయి. ఇప్పటికైనా గోబెల్స్ ప్రచారం ఆపి భూ సేకరణ చేసి కాలువలు తవ్వి రైతాంగానికి నీళ్లు ఇవ్వాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# పోరాటం ఇంకా మిగిలే ఉంది

రాసిన కేటీఆర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కంచ గచ్చిబౌలిని శాశ్వతంగా రక్షించేందుకు పోరాటం కొనసాగిద్దామంటూ కేటీఆర్ రాసిన బహిరంగ లేఖలో "నేను ఈ లేఖను ఓ రాజకీయ నాయకుడిగా కాదు, ప్రకృతిని ప్రేమించే ఓ పౌరుడిగా రాస్తున్నాను. మన భవిష్యత్తును పరిరక్షించాలన్న ఆశయంతో మీరు చూపిన ధైర్యం, పట్టుదల, నిస్వార్థత నన్ను ఆశ్చర్యపరిచింది. ప్రతి విద్యార్థి, పర్యావరణవేత్త, పాత్రికేయుడు, ప్రజా ప్రతినిధి, పౌరుడికి హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతున్నాను. మీరు కంచ గచ్చిబౌలిని కాపాడేందుకు గళమెత్తిన తీరు దేశమంతటా ప్రేరణగా మారింది. మనమంతా కలసి 400 ఎకరాల అడవి ప్రాంతాన్ని రక్షించాం. ఇది 734 రకాల పుష్పవృక్షాలు, 220 రకాల పక్షులు, 15 రకాల సర్పాలు, 10 రకాల మూసలు నివసించే ప్రదేశం. ఇది కేవలం భూమి కాదని, జీవవైవిధ్యానికి ఆశ్రయం అని మనం నిరూపించాం. అయితే పోరాటం ఇంకా పూర్తికాలేదు. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ 400 ఎకరాల అడవిని అభివృద్ధి పేరుతో తాకట్టు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసి ఎంతో బాధగా ఉంది. ఇది అభివృద్ధి కాదు, ఇది పచ్చ హత్య. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ఈ పోరాటానికి ముందు వరుసలో ఉన్నారు. వారు నిస్వార్థంగా, శాంతియుతంగా ఉద్యమాన్ని నడిపారు. వారికి నా అభినందనలు. వారితో కలసి నిలబడ్డ ప్రతి పౌరుడు, కార్యకర్త, పాత్రికేయుడికి ధన్యవాదాలు. ఈ ఉద్యమాన్ని గౌరవించాల్సిన ప్రభుత్వం బదులుగా దుష్ప్రచారాన్ని, బెదిరింపులను ప్రారంభించింది. విద్యార్థులపై నిందలు, వారి ఉద్దేశాలపై అనుమానాలు, యూనివర్సిటీని పూర్తిగా తరలించాలన్న కుట్రలు చేస్తున్నది. ఇది కేవలం ఓ విద్యాసంస్థపై దాడి కాదు ఇది ప్రజాస్వామ్యంపై, పర్యావరణంపై, మన బౌద్ధిక స్వాతంత్ర్యంపై దాడి! విద్యార్థులు విలాసాల కోసం కాదని, రాజకీయ ప్రయోజనాల కోసం కాదని, కేవలం 400 ఎకరాల అడవిని అటవీ ప్రాంతంగా కొనసాగించాలని మాత్రమే కోరుతున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం ఈ యూనివర్సిటీని "ఎకో పార్క్"గా మార్చాలన్న మాయ మాటలతో ముందుకు వస్తోంది. ఇది అసత్యంగా, మోసపూరితంగా, ప్రమాదకరంగా ఉంది. ఈ భూమి కోసం పోరాటం అంటే భూమి కోసం మాత్రమే కాదు.. అది మన భవిష్యత్తు కోసం, మన పిల్లల భద్రత కోసం. ఇప్పుడు నిలబడకపోతే, చరిత్ర ముందు కూడా మనం జవాబుదారులవుతాం. విద్యార్థులారా మీ వెంట నేనున్నాను.

పర్యావరణవేత్తలారా మీ ఆత్మీయతకు నా వందనం. ప్రజలారా మీ మద్దతు కోరుతున్నాను. మనమందరం కలసి కేవలం ఈ 400 ఎకరాల భూమినే కాదు, మొత్తం యూనివర్సిటీని కూడా రక్షించాలి. మా పార్టీ ఈ లక్ష్యానికి పూర్తిగా కట్టుబడి ఉంది. యూనివర్సిటీకి హాని లేకుండా అడవిని కాపాడతాము. పర్యావరణాన్ని హానిచేసే అభివృద్ధిని అంగీకరించము. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. సుప్రీంకోర్టు ఆదేశాలను గౌరవించండి, ప్రజల అభిప్రాయాన్ని పాటించండి. ఈ భూవిక్రయాన్ని శాశ్వతంగా వెనక్కి తీసుకోండి. అలా జరిగే వరకు మన ఉద్యమాన్ని శాంతియుతంగా, శక్తివంతంగా కొనసాగిద్దాం." అంటూ లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు.

# నీటి వాటాలపై ఏపీతో అమితుమీ

జలసౌధలో జరిగిన ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఏప్రిల్ 15, 16, 17 తేదీల్లో సుప్రీంకోర్టులో జరగనున్న విచారణలో తెలంగాణ తన వాదనను బలంగా వినిపించేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఉమ్మడి రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా నీటి పంపకాల విషయంలో స్పష్టత రాకపోవడంతో, తెలంగాణ ప్రభుత్వం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాపై ఏపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలంగాణ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోనే న్యాయపరంగా పోరాడి తమ హక్కులను కాపాడుకోవాలని తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ తన వాదనలతో ఏపీ వాదనలకు దీటుగా బదులిస్తారని తెలంగాణ ధీమాగా ఉంది.

## జాతీయ రహదారి ప్రాజెక్టుల

# నిర్మాణానికి సహకరించండి

స్వాధీనం చేసిందని ఇంకా 646.432 హెక్టార్లు మిగిలిన ఉన్నాయని వెల్లడించారు. ఇలాంటి ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్ర వ్యాప్తంగా రవాణా వ్యవస్థ మెరుగుపడి.. పారిశ్రామికాభివృద్ధి, ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 32 జిల్లాలను జాతీయ రహదారులతో అనుసంధించిన ఘనత మోడీ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చొరవ చూపి భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, నిర్మాణాలను గడువులోకా పూర్తి చేసేలా సహకరించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తన లేఖలో కోరారు.

## మహిళ వెంటపడి అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తి..

బెంగళూరు: రాత్రి వేళ వీధిలో నడిచి వెళ్తున్న మహిళలను ఒక వ్యక్తి అనుసరించాడు. ఒక మహిళను వెనుక నుంచి పట్టుకుని అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఆమె ప్రతిఘటించడంతో అక్కడి నుంచి పారిపోయాడు. ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. ఏప్రిల్ 3న రాత్రి వేళ బీటీఎం లేఅవుట్ ప్రాంతంలోని ఇరుకైన వీధిలో ఇద్దరు మహిళలు నడిచి వెళ్తున్నారు. ఒక వ్యక్తి వారి వెంటపడ్డాడు. జన సంచారం లేని ఆ వీధిలో ఒక మహిళను పట్టకుని లైంగికంగా వేధించాడు. ఆమె పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఆ మహిళలు ప్రతిఘటించడంతో అక్కడి నుంచి పారిపోయాడు. కాగా, ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఇది పోలీసుల దృష్టికి వెళ్లింది. బాధిత మహిళలు ఫిర్యాదు చేయనప్పటికీ పోలీసులు స్వయంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి

**- సబిత ఇంద్రారెడ్డి**

కందుకూరు, : ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. నియోజకవర్గం పరిధిలోని కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం ఉట్లపల్లిలో సీతారామలక్ష్మణ, ఆంజనేయ, శ్రీ శివపార్వతీ, నందీ గణపతి, సుబ్రహ్మణ్య, నాగ, నవగ్రహ, ధ్వజస్తంభ, శిఖర దేవతా విగ్రహప్రతిష్ఠా కార్యక్రమంలో ఆదివారం పాల్గొన్నారు. సబితా ఇంద్రారెడ్డికి వేద పండితులతో పాటు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. దర్శనం అనంతరం సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని, భగవంతుని కృపకటాక్షాలు ఉట్లపల్లి గ్రామం, నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. సీతారామలక్ష్మణ, ఆంజనేయ, శ్రీ శివపార్వతీ, నందీ గణపతి, సుబ్రహ్మణ్య, నాగ, నవగ్రహ, ధ్వజస్తంభ, శిఖర దేవతా విగ్రహప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. భగవంతుని కృప ప్రజలపై ఉండాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పురాతన దేవాలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు తమకు తీరిన సమయంలో దేవాలయాలకు వెళ్లాలని సూచించారు.

## తాగునీటి కోసం తలుపుతట్టిన వ్యక్తి..

# టీవీ సౌండ్ పెంచి మహిళను హత్య



ముంబై: ఒక వ్యక్తి తాగునీటి కోసం ఒక ఇంటి తలుపుతట్టాడు. ఇంట్లోకి ప్రవేశించిన అతడు మహిళ ఒంటరిగా ఉన్నట్లు గ్రహించాడు. టీవీ సౌండ్ పెంచి ఆమెను హత్య చేశాడు. ఫుడ్ స్టాల్ స్టార్ట్ చేసేందుకు లక్ష విలువైన ఆమె చెవి రింగులను దొంగిలించాడు. దర్యాప్తు చేసిన పోలీసులు ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. మహారాష్ట్రలోని థానే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మార్చి 20న కళ్యాణ్ ప్రాంతంలో నివసించే 60 ఏళ్ల రంజనా పటేకర్ ఇంట్లో హత్యకు గురైంది. హత్య కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్, ఇతర ఆధారాలను పరిశీలించారు. చివరకు నిందితుడైన 30 ఏళ్ల అక్బర్ ముహమ్మద్ షేక్ అలియాస్ చంద్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా, రౌడీ షీటర్ అయిన అక్బర్ ముహమ్మద్ షేక్ గతంలో ఒక కేసులో అరెస్టయ్యాడని పోలీస్ అధికారి తెలిపారు. ఎనిమిది నెలల కిందట జైలు నుంచి అతడు విడుదలైనట్లు చెప్పారు. ఆ తర్వాత ఖాళీగా ఉన్న అతడు స్ట్రీట్ ఫుడ్ వ్యాపారం చేయాలని భావించాడని పోలీస్ అధికారి తెలిపారు. దీనికి డబ్బుల కోసం చోరీకి పాల్పడ్డాడని చెప్పారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న రంజనా పటేకర్‌ను గొంతు నొక్కి హత్య చేసి ఆమె చెవి రింగులు అపహరించాడని వివరించారు. శుక్రవారం అతడ్ని అరెస్ట్ చేసి చోరీ చేసిన బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

## వాకర్స్ కోసం ఈసీఐఎల్ గేట్‌ను తెరిచి ఉంచాలి..

# మాజీ ఎమ్మెల్యేకు స్థానికుల వినతి



ప్రజలు వాకింగ్ చేసేందుకు ఈసీఐఎల్ గేట్‌ను తెరచి ఉంచాలని ఉప్పల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎ న్ వీ ఎ న్ ఎ న్ ప్రభాకర్‌ను స్థానికులు కోరారు. ఈ మేరకు వారంతా ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఇవాళ మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలు ఎన్నో ఒత్తిడిలను ఎదుర్కొనేందుకు ఉదయం, సాయంత్రం వాకింగ్ చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపరుచుకునేందుకు వీలవుతుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. అందుకు మాజీ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా ఈసీఐఎల్, ఎన్ఎఫ్‌సి గేట్లను ప్రజలకు అందుబాటులో ఉంచేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, నాయకులు కార్యకర్తలు నవీన్ గౌడ్, రవీందర్, కంటేకర్, సంతోష్, మోహన్‌రెడ్డి, యాదగిరి, వెంకటేష్, వెంకట్, శంకర్, కిరణ్ తదితరులు ఉన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న మంత్రి

**- శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవానికి హాజరైన కలెక్టర్ రాజకుమారి , ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా**



బనగానపపల్లె (ప్రశ్న న్యూస్ )సకల గుణాభి రాముడు. పితృ వాక్య పరిపాలకుడు. ఏకపత్ని వ్రతుడు. కష్టాలకు ఎదురు ఎదురొడ్డి నిలిచిన మహనీయుడు అయోధ్య నేలిన శ్రీరామచంద్రుడు. అని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఎన్ని యుగాలు గడిచినా శ్రీరాముడి జీవితం సర్వదా ఆదర్శప్రాయం.. ఒకే మాట. ఒకే బాణం. ఒకే సహధర్మచారిని ఇదే రాముని విధానం.. అందరికీ ఆచరణీయమని మంత్రి పేర్కొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.శ్రీరామ నవమి సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి - బీసీ ఇందిర రెడ్డి దంపతులు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో, బనగానపల్లె శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలోఆదివారం నాడు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవము వేలాది మంది భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా, కనుల విందుగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి , ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా తదితర అధికారులతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ .జగదీష్**



అనంతపురం (ప్రశ్న న్యూస్)జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయిఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ .జగదీష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా స్వామి వార్ల పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు దేవతా మూర్తులకు సమర్పించారుజిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంతేశ్వరరెడ్డి దంపతులు శ్రీ సీతారాముల వారికి కళ్యాణం జరిపారు జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ప్రశాంతంగా జీవించాలని ఎస్పీ శ్రీ సీతారాముల స్వామి వార్లను వేడుకున్నారు. శ్రీ సీతారాముల వారి కళ్యాణం భారీ ఎత్తున ఎస్పీ చేతుల మీదుగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు, సి.ఐ లు ధరణీకిశోర్, హేమంత్ కుమార్ , శేఖర్, జయపాల్ రెడ్డి, ఆర్ ఐ లు మధు, జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ రవిరాంనాయక్, బి సూపరింటెండెంట్ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , సూర్యకుమార్, లక్ష్మినారాయణ, ఆనంద్, సరోజ, శ్రీ కోదండ రామాలయం కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్ , నాగరాజు, లింగమయ్య, పలువురు ఆర్ ఎస్ ఐ లు, రిటైర్డ్ పోలీసు అధికారులు, పోలీసు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## డ్రంకన్ డ్రైవ్ లపై తనిఖీలు నిర్వహించిన యాడికి పోలీసులు



అనంతపురం (ప్రశ్న న్యూస్)జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు యాడికిలో నిన్న రాత్రి ఓపెన్ డ్రింకింగ్ డ్రంకన్ డ్రైవ్ లపై పోలీసులు తనిఖీలు నిర్వహించారు. యాడికి సి.ఐ ఈరన్న ఆధ్వర్యంలో పోలీసులు బుగ్గ రహదారిపై వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆటోలు, టూవీలర్లు, కార్లు, లారీలు, వ్యాన్లను ఆపి ఆయా డ్రైవర్లకు బ్రీత్ అనలైజర్ ద్వారా చెక్ చేశారు. అంతేకాకుండా యాడికి శివారు ప్రాంతాలలో ఓపెన్ డ్రింకింగ్ పై దృష్టి సారించి వల్నరబుల్ ప్రాంతాలలో తనిఖీలు చేపట్టారు.

## సాలూరు మార్కెటింగ్ కమిటీకి నూతన చైర్మన్, వైస్ చైర్మన్ నియామకం



సాలూరు (ప్రశ్న న్యూస్) నియోజకవర్గ అభివృద్ధి దిశగా మరొక కీలకమైన ముందడుగు పడిందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, సాలూరు మార్కెటింగ్ కమిటీకి చైర్మన్‌గా ముఖి సూర్యనారాయణ , వైస్ చైర్మన్‌గా మింది సింహాచలం నియమితులవడం జరిగింది. వీరితో పాటు 15 మందితో కూడిన సభ్యులు కూడా నియమితులయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి, వ్యవసాయ ఉత్పత్తుల సరైన మార్కెటింగ్‌కు ఇది గొప్ప అవకాశం. ముఖ్యంగా, పార్టీ కోసం నిరంతరం కృషి చేసిన కార్యకర్తకు ముఖి సూర్యనారాయణ కి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన ఈ గుర్తింపు చాలా గౌరవించదగినది. ఇది పార్టీలో కష్టపడే కార్యకర్తలకు ఇచ్చే ప్రోత్సాహకరమైన సందేశం." అని పేర్కొన్నారు.

## రైతుల పేరిట ధాన్యం బోగస్ కుంభకోణం: ఎలమంచిలి శ్రీనివాసరావు



**బాన్సువాడ ( ప్రశ్న న్యూస్)** కోటగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉమ్మడి రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు యలమంచిలి శ్రీనివాస్ రావు విలేకరుల సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కొందరు రైస్ మిల్లర్లు పోచారం శ్రీనివాసరెడ్డి అనుచరులు కుమ్మక్కై రైస్ మిల్ ధాన్యాన్ని రైతుల పేరిట ధాన్యం అని బోనస్ కుంభకోణం చేశారు దీనిపై అధికారులు, ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో అటు బోధన్ ఎంఎల్ఏ షకీల్, పోచారం శ్రీనివాసరెడ్డి కుమారుడు భాస్కర్ రెడ్డి జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ ల కనుసన్నల్లో పెద్దఎత్తున ధాన్యం కుంభకోణం జరిగిందని మళ్ళీ అదే పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరారు లేనిపక్షంలో పెద్దఎత్తున కార్యకర్తలతో వెళ్లి కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని చెప్పారు అవసరమైతే పాలకపక్షంలో ఉండి కూడా ప్రతిపక్షంలా పోరాడుతామని పోచారం శ్రీనివాసరెడ్డి, పోచారం భాస్కర్ రెడ్డిలను హెచ్చరించారు అలాగే ఎంతో కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు తెచ్చే పనులు చేయకూడదని కార్యకర్తలు, నాయకులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంగాధర్ దేశాయ్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ కమలాకర్ రెడ్డి, జిల్లా మైనారిటీ కార్యదర్శి వహీద్ హుస్సేన్,మాజీ ఎంపీటీసీ సలీం, సీపీఐ నాయకుడు విఠల్ గౌడ్, మాజీ జడ్పీ కో ఆప్షన్ మెంబర్ వలియొద్దీన్ కాంగ్రెసు, సీపీఐ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమనీయం శ్రీ సీతారాముల కల్యాణం

**- పట్టువస్త్రాలు సమర్పించిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి దంపతులు**



తిరుపతి రూరల్ (ప్రశ్న న్యూస్)మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో శ్రీరామ నవమి వేడుకలు అంగరంగవైభవంగా సాగాయి. ముందుగా స్వామి వారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి దైనందిన పూజా కైంకర్యాలను జరిపించారు. అనంతరం గర్భాలయంలోని శ్రీసీతారామ సమేత లక్ష్మణ ఆంజినేయస్వాముల ఉత్సవ మూర్తులను బయటకు తీసుకువచ్చి అభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రధాన ఆలయం ముందు ఏర్పాటు చేసిన వివాహ మండపానికి ఉత్సవమూర్తులను తీసుకువచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పీఠలపై కొలువు దీర్చారు. విశ్వక్సేనారాధన, గణపతి పూజలతో కల్యాణోత్సవ ఘట్టాన్ని ప్రారంభించారు. రక్షాబంధనాలను శ్రీరామ, సీతాదేవిల ఉత్సవమూర్తుల ముంజేతులకు ధరింపచేసిన అర్చకస్వాములు శాస్త్రోక్తంగా వివాహ తంతును జరిపించారు. వేదపండితుల మంత్రాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల శ్రీరామ నామ స్మరణల మద్యన శ్రీసీతారాముల కల్యాణం కన్నులపండువుగా సాగింది. ముందుగా నిర్ణయించిన శుభ ముహూర్తానికి రామయ్య చేయి తాకించిన మంగళ సూత్రాన్ని సీతమ్మ మెడలో అలంకరింప చేశారు. అనంతరం ముత్యాల తలంబ్రాలను రామయ్య, సీతమ్మల తలపై పోసిన అర్చకస్వాములు పూలమాలలు చేతబట్టుకుని ఆడుతూ ఆనందంగా కల్యాణ ఘట్టాన్ని జరిపించారు. అంతకు ముందు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, ఆలయ వ్యవస్థాపకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించగా తుడా మాజీ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కల్యాణోత్సవంలో పాలుపంచుకున్నారు.

## సీతారామస్వామి కళ్యాణంలో పాల్గొన్న కడియాల లలిత్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి (ప్రశ్న న్యూస్) పట్టణం లోని అద్దంకి రోడ్డులోని సీతారామ స్వామి దేవస్థానము నందు ఆదివారం జరిగిన కళ్యాణ మహోత్సవంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ - కడియాల లలిత్ సాగర్ కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ దంపతులు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, మహిళలు టిడిపి యువ నాయకులు దారం సుబ్బారావు, చిన్నా, కర్నా శ్రీను, గోపు వెంకటేశ్వర్లు, వాసు, జూల్లి కోటేశ్వరరావు, సంగు ఏడుకొండలు, మధు క్లస్టర్ లు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జి లు కూటమి శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ మహేశ్వర రెడ్డి

**- ప్రముఖ రామాలయాలు వద్ద పటిష్ట పోలీసు బందోబస్తుతో ప్రశాంతంగా శ్రీరామ నవమి వేడుకలు**




శ్రీకాకుళం( ప్రశ్న న్యూస్)శ్రీరామనవమి పండుగ పురస్కరించుకొని జిల్లాలో ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధ లతో సీతా రాములవారిని దర్శనం నిమిత్తం రామాలయలుకు రానున్న నేపథ్యంలో జిల్లాలోని శ్రీరాముని దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు విధులు నిర్వర్తించాలని ఎస్పీ మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకుని జిల్లాలోని కోదండ రామాలయాలు,ఆంజనేయ స్వామి దేవాలయాల వద్ద ఆయా పోలీసులు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించారు. రామాలయాలు,ఆంజనేయ స్వామి దేవాలయాల వద్ద భక్తుల తాకిడికి అనుగుణంగా చర్యలు తీసుకున్నారు. సీతారాముల వారి కళ్యాణోత్సవాలు, శోభాయాత్రలు నిర్వహించిన దేవాలయాల వద్ద మార్గ మధ్యలో ప్రత్యేక సిబ్బందిని నియమించారు.శ్రీరామ నవమి వేడుకలు జరుగుతున్న దేవాలయాల పరిసరాలలో క్యూ లైన్ క్రమ పద్ధతి,ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టారు.

## చిత్తూరు పట్టణంలో ఘనంగా శ్రీ రామ నవమి వేడుకలు



చిత్తూరు (ప్రశ్న న్యూస్)పట్టణం నందు టాప్ లైన్ పి.జి.ఆర్. పోలీసు క్వార్టర్ ల యందు వున్న సీతా రామ దేవాలయాలలో శ్రీరామ నవమి పండుగ ను పురస్కరించు కొని చిత్తూరు ఏ.ఆర్ పోలీసులు ఏర్పాటు చేసిన సీతారామ కళ్యాణ మహోత్సవం భక్త జనుల సమక్షంలో భక్తి శ్రద్దలతో అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్ కుమార్,జిల్లా ఎస్.పి. వి.ఎన్. మణికంఠ చందోలు కుటుంబ సమేతంగా శ్రీ సీతారాములు వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అడిషనల్ ఎస్.పి. ఏ.ఆర్ శివానంద కిషోర్ దంపతులు స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొన్ని భక్తి శ్రద్దలతో పూజా కార్య క్రమాలు నిర్వహించారు.స్వామి వారి ఆలయంలో పూజారులు వేద మంత్రాలతో విశేష పూజలు నిర్వహించిఆశీర్వదించారు.తదుపరి స్వామి వారి ఆశీస్సులు తీసుకొని కలెక్టర్ , జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీల చేతుల మీదుగా సుమారు 500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సీతా రామ కళ్యాణోత్సవం లో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ రాజశేఖర్ రాజు, చిత్తూరు డిఎస్పీ టి.సాయినాథ్, ఏ.ఆర్. డిఎస్పీ మహబూబ్ బాష,తదితరులు పాల్గొన్నారు.

## 10న కురుపాంలో జాబ్ మేళా

**- కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**




**పార్వతీపురం(ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. ఉపాధికల్పనలో భాగంగా పదో తరగతి, ఇంటర్, ఐటిఐ, ఏదైనా డిగ్రీ కలిగి 18 ఏళ్లు నిండి 28 ఏళ్లలోపు వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ ఉద్యోగమేళాలో పాల్గొనవచ్చని అన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ యువత ఏప్రిల్ 10వ తేదీ గురువారం ఉదయం 9.00 గం.లకు కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు హాజరుకావాలని పిలుపు నిచ్చారు. ఈ జాబ్ మేళాలో 12 కంపెనీలకు చెందిన అధికార ప్రతినిధులు హాజరై, అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీలోకి ఎంపిక చేసుకోవడం జరుగుతుందని అన్నారు. జాబ్ మేళాకు హాజరు కానున్న అభ్యర్థులు తమ వివరాలను https://naipunyam.ap.gov.in వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబరుతో పాటు బయోడేటా,ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9.00గం.లకు డ్రైవ్ జరుగు ప్రదేశంలో హాజరుకావాలని ఆ ప్రకటనలో వివరించారు. మరిన్ని వివరాలకు 63034 93720, 89788 78557 మొబైల్ నెంబర్లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## జి ఆర్‌ఎస్‌లో విభిన్న ప్రతిభావంతులు, వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు



అనకాపల్లి (ప్రశ్న న్యూస్)ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో సమస్యలు పరిష్కారం కోరుతూ అర్జీలు సమర్పించుటకు వచ్చే విభిన్న ప్రతిభావంతులు, వృద్ధులకు అవసరమైన సౌకర్యాలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అమలు జరుగుతున్నాయని విభిన్నప్రతిభావంతులు , హిజ్రాలు వయోవృద్ధుల సంక్షేమ శాఖ,సహాయ సంచాలకులు, బి. ఆశయ్య తెలిపారు. దినపత్రికలలో పీజీఆర్ఎస్ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులకు సౌకర్యాలు లేవని వచ్చిన వార్తలపై వివరణ ఇస్తూ ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో అర్జీలు సమర్పించుటకు వచ్చే విభిన్న ప్రతిభావంతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం మొదటి తలుపు మెట్ల ప్రవేశద్వారం వద్ద వీల్ చైర్ ఉంచుతున్నామని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులైన దరఖాస్తుదారులు కలెక్టరేట్‌కు ఫిర్యాదు కోసం వస్తే, వారికి సహాయం కొరకు ప్రత్యేకంగా ఇద్దరు సిబ్బంది వి ఆర్ ఎ ని నియమించడం జరిగిందని, మరియు వారు కూర్చొనుటకు గ్రౌండ్ ఫ్లోర్ లో వసతి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసిన అనంతరం పి జి ఆర్ ఎస్ ప్రత్యేక అధికారి లేదా సంబంధిత అధికారికి తెలియజేయడం జరుగుతుందని, అధికారులు నేరుగా అర్జీదారుని వద్దకు వెళ్లి అర్జీలు స్వీకరిస్తున్నారని తెలిపారు. సమావేశ మందిరంలోనికి వచ్చే అర్జీదారులకు వీల్ చైర్, లిఫ్ట్ అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు అర్జీలు అందజేసిన తర్వాత తిరిగి వెళ్ళునపుడు సొంత వాహనం లేదా ఆటోలో కూర్చునే వరకు సిబ్బంది సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వము వారి నుండి ఏవిధమైన సిబ్బంది కేటాయింపు లేనప్పటికీ, సహాయ సంచాలకులు, విభిన్నప్రతిభావంతులు, హిజ్రాలు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, విజయనగరం కార్యాలయపు పర్యవేక్షకులు ప్రతీ సోమవారము నిర్వహిస్తున్న ప్రజా పిర్యాదు ల పరిష్కార వ్యవస్థ కార్యక్రమమునకు హాజరై దివ్యాంగులనుండి అర్జీలను స్వీకరించుటయే కాకుండా వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించుట జరుగుతున్నదని , అంతే కాకుండా విజయనగరం కార్యాలయమునుండి ప్రతీ శుక్రవారము ఒక జూనియర్ సహాయకులు వచ్చి ఎన్. టి. ఆర్. హాస్పటల్ , అనకాపల్లి నందు కార్యాలయ గదిలో ఉంటూ దివ్యాంగులు సమర్పించిన వివిధ అర్జీలను అధికారి వారి దృష్టికి తీసుకువచ్చి వారి సమస్యలు పరిష్కారము కొరకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని తెలిపారు. వివిధ సహాయ ఉపకరణములు అనగా మూడుచక్రముల సైకిళ్ళు, మోటార్ వాహనములు, బ్యాటరీ ఆపరేటెడ్ మూడుచక్రముల సైకిళ్ళు, చెవిటి మిషన్లు , చంకకర్రలు , వీల్ చైర్లు మొదలైనవి ఆలింకొ సంస్థ వారి ద్వారా ఎ డి ఐ పి పథకం నందు సరఫరా చేయడం జరిగినదని తెలియజేశారు. విభిన్న ప్రతిభావంతులకు అందిస్తున్న ఈ సౌకర్యాలను గత మూడు సంవత్సరాలుగా అమలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

## రంగస్థల కళాకారులను
# సన్మానించిన రాష్ట్ర కన్వీనర్
**- యెల్ల పోశెట్టి**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** కరీంనగర్ జిల్లా, తిమ్మాపూర్ మండలంలోని పోరండ్ల గ్రామంలో హనుమాన్ దేవాలయం వద్ద శ్రీ రామాంజనేయ కళాబృందం చిరుతల రామాయణం నాటకం ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్, కళాతపస్వి యెల్ల పోశెట్టి జ్యోతి ప్రజ్వలన చేసి,నాటక ప్రదర్శనను ప్రారంభించారు.అనంతరం ప్రాచీన కళకు జీవం పోస్తున్న రంగస్థల కళాకారులను ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్
యెల్ల పోశెట్టి మాట్లాడుతూ పోరండ్ల గ్రామంలో రెండు రోజులపాటు చిరుతల రామాయణం నాటక ప్రదర్శనను ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. పోరండ్ల గ్రామం తో పాటు ఇతర గ్రామాల నుండి విచ్చేసిన గ్రామాల ప్రజలకు కళాకారుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతూ ప్రాచీన కళలు కనుమరుగు అవుతున్న సమయంలో రంగస్థల కళాకారులు ఏకమై ప్రాచీన కళలకు జీవం పోయాలని కళాకారులందరినీ కోరారు.తెలంగాణ ఉద్యమ సాంస్కృతిక కళాకారుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొజ్జ ఎల్లయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకులు మురళి మధు మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ ఉమ మాజీ సర్పంచ్ వార్డ్ మెంబర్స్ కు జిల్లా కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు పోరండ్ల గ్రామ మాజీ సర్పంచ్ రెడ్డి త్రివేణి- తిరుపతిరెడ్డి,మాజీ ఎంపీటీసీ చింతల రజిత-లక్ష్మారెడ్డి,మాజీ జడ్పిటిసి ఉల్లెందుల పద్మ- ఏకనాథం, ఉత్తర తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం కో-ఆర్డినేటర్ బొడ్డు రాములు, పోరండ్ల గ్రామం మాజీ ఉపసర్పంచ్ కిన్నెర సతీష్,నాటక రంగం గురువు పిట్టల సంపత్, కళాకారులు వంగ సుధాకర్, అలివేరి సమ్మిరెడ్డి,శ్రీమతి సత్రం సరిత,బొజ్జ రాజయ్య, నీలం భాస్కర్,బొజ్జ పరశురాములు, బొజ్జ కొమురయ్య,పడాల శ్రీనివాస్ శంకర్, రమేష్,నరసయ్య, రాజయ్య, సంపత్ రావు, నరసయ్య, నారాయణరావు,రవి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహణ



**శ్రీకాళహస్తి ( ప్రశ్న న్యూస్)** రాజశ్రీ తిరుపతి జిల్లా ఎస్ పి శ్రీవారు ఉత్తర్వుల మేరకు ఆదివారం శ్రీకాళహస్తి పట్టణం దర్గా మిట్ట నందు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆ ప్రాంత ప్రజలతో వారి యొక్క సమస్యల గురించి తెలుసుకోవడం జరిగింది. ఆ ప్రాంత ప్రజలకు సైబర్ క్రైమ్స్, మహిళలపై చిన్న పిల్లలపై జరిగే నేరాలు గురించి వాటి నివారణ చర్యలు, శక్తి యాప్ యొక్క ఉపయోగాలు గురించి అవగాహన కల్పించి డయల్ 112 యొక్క ప్రాముఖ్యతను తెలియపరచి వారికి పోలీస్ డిపార్ట్మెంట్ తరఫునుండి భరోసా కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ప్రజాస్వామ్య భారతదేశానికి
# బిజెపి పార్టీ రక్షణ కవచం
**- భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యులు : జక్కుల తిరుపతి**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ రూరల్ మండలం,ఫాజుల్ నగర్ గ్రామంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలు భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జక్కుల తిరుపతి మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్యానికి బిజెపి ఒక రక్షణ కవచమని, బిజెపి పార్టీలో పనిచేయడం మన అందరి అదృష్టమని, సామాన్యమైన వ్యక్తిని కూడా అత్యున్నత స్థానంలో కూర్చోబెట్టగల సత్తా బిజెపి పార్టీకి మాత్రమే ఉన్నదని, దానికి నిదర్శనమే నరేంద్ర మోడీ దేశ ప్రధానమంత్రి అవ్వడమేనని, ప్రతి కార్యకర్త నిబద్ధతతో పార్టీకి పనిచేసి, ప్రజలకు మరింత చేరువ కావాలని తెలిపారు.ద
ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ అధ్యక్షులు లక్కాకుల కుమారస్వామి,గంగుల ప్రసాద్, మండల కార్యదర్శి చిందాం కుమార్,బొగోజు అరుణ్,మాజీ వార్డు సభ్యులు బైరగోని నరేష్,పోగుల రాకేష్, ఎడెల్లి నరేష్, అజయ్, విజయ్ ,శ్రీమాన్, శ్రీనివాస్, వెంకటేశం, చిలుముల శ్రీనివాస్,ఎల్లయ్య, తిరుపతి , భూమయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన :ఎస్పీ హర్షవర్ధన్ రాజు



**తిరుపతి (ప్రశ్న న్యూస్)** జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.
ఎస్పి తిరుపతిలోని శ్రీ కోదండరామ రామాలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ కోదండరామ రామాలయానికి ప్రతి రోజు భక్తులు ఎంత మంది వస్తారు. ఎంత మంది వస్తారు వివరాలు అడిగి తెలుసుకుని బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. శ్రీ రామనవమి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా రామాలయాలు వద్ద భక్తుల రద్దని దృష్టి లో పట్టుకొని బందోబస్తు ఎర్పట్లు చేశామన్నారు.తెల్లవారుజాము నుండి భక్తులు రద్దీగా ఉండే దేవాలాయాల వద్ద పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు.దేవాలయాలకు వస్తున్న భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ప్రజలు భక్తి, శ్రద్ధలతో శ్రీరామనవమి పండుగ జరుపుకొవాలన్నారు.చలువ పందిళ్ళు వద్ద డిజేలతో పెద్ద పెద్ద సౌండ్స్ పెట్టి ప్రజలకు అసౌకర్యం కల్గించవద్దన్నారు.చలువ పందిళ్ళు వద్ద పెద్ద పెద్ద సౌండ్స్ పెట్టి ప్రజలకు అసౌకర్యం కల్గిస్తే అలాంటి వారి పై చర్యలు తప్పవన్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా పలు దేవాలయాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న బండి రమేష్




**కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్ )** శ్రీరామనవమి సందర్భంగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముందుగా అల్లాపూర్, పి ఆర్ నగర్ మోతీ నగర్ లో, భరత్ నగర్ లో, మూసాపేట ,ఫతేనగర్ , జింకలవాడ ,దీన్ దయాల్ నగర్, బాలనగర్, బేగంపేట పలు దేవాలయాల లో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సీతారాముల అన్యోన్యమైన దాంపత్యం, లక్ష్మణుని నిస్వార్థమైన సహకారం, భరతుని నిష్కళంకమైన ప్రేమ, హనుమంతుని అచంచలమైన భక్తి, దశరథరాముల మధ్య కనిపించే తండ్రీకుమారుల ప్రేమ మనందరికీ ఆదర్శం. ఆ దివ్యమైన బంధాలు ప్రజల జీవితంలోనూ ప్రతిఫలించాలని ఆకాంక్షిస్తూ, శ్రీరాముని ఆశీస్సులు ప్రజల కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తూ" - శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. జై శ్రీరామ్ ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, నాయకులు, మైనారిటీ నాయకులు, sc సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియచేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్
**- జిల్లాలోని ప్రముఖ దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు:జిల్లా ఎస్పీ**
**- సీతారాముల జీవిత చరిత్ర అందరికీ సదా ఆదర్శప్రాయం: జిల్లా ఎస్పీ**



**ప్రకాశం (ప్రశ్న న్యూస్)** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో వేంచేసియున్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం నందు నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఎస్పీ దామోదర్ దంపతులు పాల్గొని స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించి, వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిధ్యాల మధ్య సాంప్రదాయ బద్ధంగా మాంగల్యాధారణ, తలంబ్రాల ఘట్టాలను నిర్వహించి కమనీయంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ పవిత్రమైన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది. సీతారాముల కళ్యాణం కేవలం ఒక వివాహ వేడుక మాత్రమే కాదని, ధర్మం, న్యాయం, ప్రేమ, కర్తవ్య నిర్వహణ వంటి గొప్ప ఆదర్శాలకు ప్రతీకన్నారు. శ్రీరాముడు ఆచరించిన జీవన విధానం పరిపూర్ణ మానవ జీవితానికి నిలువెత్తు నిదర్శనమని, సీతారాముల యొక్క జీవిత చరిత్ర ప్రజలందరికీ ఆదర్శప్రాయమని, కరుణ, దయ, నీతి, చిత్తశుద్ధి, ప్రేమ, ధర్మం, సత్యం ఆచరించి మార్గదర్శకంగా నిలవాలని, చైత్ర శుద్ధ నవమి రోజున జరుపుకునే శ్రీరామ నవమి పండుగను ప్రతి ఇంటా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం ఎస్పీ దంపతుల చేతుల మీదుగా భక్తులకు, ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకను ఘనంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి భక్త జన సేవా సమితి సభ్యులను జిల్లా ఎస్పీ అభినందించారు.

# పంచముఖి హనుమాన్ ఆలయంలో ఘనంగా రాములోరి కళ్యాణం



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణంలోని గాంధీనగర్ లోని పంచముఖ హనుమాన్ ఆలయంలో ఆదివారం శ్రీరామ నవమి వేడుకలలో భాగంగా ఘనంగా సీతారాముల కళ్యాణం వేడుకలు ఘనంగా జరిగాయి.గత 20 ఏళ్లుగా మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు,బిసి సాధికారిత సంఘ గౌరవ అధ్యక్షులు,హనుమాన్ ఆలయం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య లక్ష్మి దంపతులు స్వామి వారికీ సీతమ్మ వారికీ పట్టు వస్త్రాలు సమర్పించి, రామయ్య కల్యాణ వేడుకలు ఘనంగా జరిపిస్తున్నారు.ఆదివారం నిర్వహించిన రాములోరి కళ్యాణ వేడుకలను తిలకించేందుకు దాదాపు 2వేలకు పైగా ప్రజలు హాజరయ్యారు.ఈ సందర్భంగా అందరికీ అన్నదాన సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కొండా దేవయ్య మాట్లాడుతూ ప్రజలందరూ సుబిక్షంగా ఉండాలని, రైతులు పాడిపంటలతో పచ్చగా ఉండాలనే లక్ష్యంతో కొండ సీతారాములా కళ్యాణం జరిపించడం జరిగిందని,అందరూ శ్రీ సీతారాముల దివ్యా శీస్సులతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ ట్రస్ట్ సభ్యులు వొద్యాల ప్రకాష్,కొండ కనుకయ్య,కొండ నర్సయ్య, ఆకుల శ్రీనివాస్,డాక్టర్ రవీందర్,తుప్కారి సత్తయ్య, బూర్ల వీరేశం,కొమ్మ శంకరయ్య,తీగల రవీందర్ గౌడ్,కోళ్ల మహేందర్,నార్ల రాజేశం, కమిటీ సభ్యులు, కార్యక్రమానికి సహకరించిన సభ్యులు మ్యాన సంతోష్, జంగిలి సంజయ్,విజయ్,వొద్యాల సందీప్,ఒన్నారపు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నార్థుల సేవలో....
# గత 1444 రోజులుగా అన్నదాన సేవలు
**- అన్నార్థులకు అన్నదానంతో పాటు వాటర్ బాటిల్స్ పంపిణీ**
**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో గత 1444 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్, రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద ఉన్న పేదలకు, అన్నార్థులకు అన్నదానం, మినరల్ వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్,వొద్యాల వేణు, నాగుల చంద్రశేఖర్, పొలాస రాజేందర్,పసుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మంచి వడ్లను పంపండి మద్దతు ధర పొందండి



**ధర్పల్లి( ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం గోవింద్పల్లి లో వరి కొనుగోలు కేంద్రం పిఎసిఎస్ ధర్పల్లి ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మల్లికార్జున్ మాట్లాడుతూ రైతులకు మద్దతు ధరలు అందించాలని దాంతోపాటు సన్నవడ్లకు బోనస్ ఇస్తామని చెప్పిన మన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అందులో భాగంగా గుడి తండాలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. తాలు తప్ప లేకుండా మట్టి గడ్డలు లేకుండా మంచి వడ్లను తీసుకురండి మద్దతు ధర పొందండి అని అక్కడ రైతులకు సూచించారు.సీరియల్ తప్పించి కాంటాక్ట్ చేయడం గానీ మాచర్ల రానీ వడ్లను కాంటా చేయొద్దని గని బ్యాగులు ఆన్లైన్లో నమోదయితయి మనం తీసుకొచ్చిన గని బ్యాగ్స్ మొత్తం రైస్ మిల్కు వెళ్తే తర్వాత అవసరం అనుకుంటే ఇంకా ఇస్తారు ఇది మొత్తం ఆన్లైన్ కాకపోతే గని బ్యాగ్స్ కూడా ఇవ్వరు ఇలాంటి సమస్య ఉంటాయని అందుకే ప్రతి విషయం క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని నిర్వాహకులు కూడా వారికి సహాయక సహకారాలు అందించాలని రైతుకు మద్దతు ధర అందించేలాగా, సన్నపు వడ్లకు బోనస్ అందించేలాగా కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్రాజ్, సొసైటీ చైర్మన్ మల్లికార్జున్,పిఎసిఎస్ డైరెక్టర్ నావసిలాల్ నాయక్. సీఈఓ సంతోష్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కే రాజన్న, రాజేందర్, కే శ్రీనివాస్, రమణయ్య, బాబురావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కుంట గంగయ్య, మాలావత్ గోవింద్, రూప్ సింగ్,

## ఆవిర్భావ దినోత్సవా వేడుకలు ఘనంగా నిర్వహించిన ధర్పల్లి బిజెపి




**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో బీజేపీ నేతలు ముందుగ బీజేపీ పార్టీ జండా ను ఆవిష్కరించి భారత్ మాత పోటో కు పూలమలు వేసి భారత మాత కు జై అంటూ సంబరాలు చేసుకున్నరూ ఈ కార్యక్రమం లో పార్టీ అధ్యకులు మైపాల్ యాదవ్ మాట్లాతూ బీజేపీ పార్టీ ఆవిర్భావవి0చి నేటికి 45 సంవత్సరాల గా దినదిన అభివృద్ధి చెందుతూ మొదటగా రెండు ఎంపీ సీట్లు తో ప్రారంభించి అధికారం విషాద ప్రయాణిస్తూ నేడు అన్ని పార్టీలకు అందనంత ఎత్తులో 15 సంవత్సరాల నుండి కేంద్రంలో జాతి అధికారం చేతబట్టి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రపంచ దేశాల్లో కూడా హిందువులంటే గౌరవం మోడీ నిలిపి ఉంచాలని ఏ దేశానికి ఆపద వచ్చిన మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి విన్నవిస్తున్నారు. అఖండ భారత్ దిశగా దేశాలన్నిటికీ అన్నగా అభివృద్ధి జరుగుతుంది భారతదేశ భద్రతగా ఉండాలంటే మోడీ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం రావాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు అన్నారు. ముస్లింలు కూడా సంతోషంగా ఉన్నారు అయోధ్యలో రామ మందిరం నిర్మించారు, 370 ఆర్టికల్, అటు రైతులు ఇటు సైనికులు అందరూ సంతృప్తిగా ఉన్నారు గుండె మీద చెయ్యి వేసుకొని గర్వంగా చెప్పుకునే స్థాయికి చేరినమని చెప్పారు.

# దేవతలగుట్టపై కన్నుల పండగగా శ్రీసీతారాముల కళ్యాణం



బడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) బాలాపూర్ మండల పరిధిలోని దేవతలగుట్టపై వెలిసిన స్వయంభూ అంజనేయస్వామి దేవాలయ ఆవరణలో శ్రీసీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండగగా ఘనంగా నిర్వహించారు. అభిజిత్ లగ్నంలో శ్రీరామ చంద్రమూర్తి సీతమ్మ తల్లి మెడలో మాంగళ్యధారణ చేశారు. దేవతలగుట్టపై చైత్రశుద్ధ నవమి నాడు అభిజిత్ లగ్నంలో శ్రీసీతారాముల కళ్యాణం నిర్వహించడం అనాధిగా వస్తున్న ఆచారం. ఈ సందర్భంగా దేవతలగుట్టపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో చైత్రశుద్ధ నవమి (శ్రీరామ నవమి) రోజైన ఆదివారం నాడు మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నం ముహూర్తలో వధూవరులైన శ్రీసీతారాముల తలలపై వేధమంత్రాల మధ్య జీలకర్ర, బెల్లం పెట్టారు. అనంతరం బ్రాహ్మనోత్తములు శాస్త్రోక్తంగా వేద మంత్రాలతో మంగళ సూత్రానికి పూజధికాలు నిర్వహించిన అనంతరం శ్రీరామచంద్రుడు సీతమ్మ తల్లి మెడలో మాంగళ్యధారణ చేయడంతో కల్యాణ వేడుకల్లో కీలక ఘట్టం ముగిసింది. శ్రీ రాముడు మర్యాద పురుషోత్తముడు. సకల గుణాభి దేముడు. అయోధ్య పతి దశరథుని పుత్రునిగా ఈ పృధ్వి మండలాన్ని ఏలిన జగదభి దేముడు శ్రీరాముడు. రామ అని శబ్దాన్ని నోరారా పలికితే చాలు సకల పాపాలు తొలగుతాయని ఇతిహాసాల ప్రసిద్ధి. అట్టి శ్రీ రాముని కళ్యాణం లోకమంతా మహా పర్వదినం. శ్రీరామనవమి రోజును అత్యంత పర్వదినంగా జరుపుకోవడం ఆనవాయితీ. ప్రతిరోజు శ్రీ రామ జయ రామ జయజయ రామ అనే మహామంత్రాన్ని 108 సార్లు స్మరించుకొవడం మన పూర్వజన్మ పుణ్యఫలం.

భారతీయ సంస్కృతిలో సీతారామ కళ్యాణానికి తరతరాలుగా భార్యాభర్తల అనుబందానికి ఆదర్శప్రాయం.

### కొదువే లేని సదుపాయాలు

శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారాముల కళ్యాణం నేపద్యంలో దేవతలగుట్టపై భక్తుల సౌకర్యార్థం అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం గొప్ప విషయం. గుట్టపైకి ద్విచక్ర వాహణాలే కష్టంగా చేరుకోగలవు. కాని కళ్యాణ మహొూత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు తీర్థప్రసాధాలతో పాటు శ్రమకోర్చి మంచినీటి సౌకర్యం, భోజన సదుపాయాలను సమకూర్చడంతో ఆలయ కమిటీ సభ్యులను భక్తులు అభినందించారు.

అహ్లాదకర ప్రశాంత వాతావరణంలో కన్నుల పండగగా నిర్వహించిన ఈ కళ్యాణ మహొూత్సవంలో దేవాలయ ధర్మకర్త. మందాడి శివారెడ్డి, కళ్ళెం. సంజీవరెడ్డి, కళ్ళెం. ప్రకాష్ రెడ్డి, కళ్ళెం.భారతీ, కళ్ళెం. నిరంజన్ రెడ్డితో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆకాశమే హద్దుగా మహిళలు ఆర్థికంగా ఎదగాలి

## ఐకెపి ద్వారా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్





ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం దుబ్బాక,ఎస్ బి తాండ లో ఐకెపి సెంటర్ ద్వారా మహిళలకు వరి కొనుగోలు కేంద్రాలు ఐకెపి జిల్లా సమైక్య అధ్యక్షురాలు వెంపాల రాధా ఆధ్వర్యంలో ఐకెపి ఎపిఎం సునీత, ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు ల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు ప్రతి పనిలో సమ భాగం ఏర్పరుస్తూ ఈ కొనుగోలు కేంద్రాలు కూడా ప్రతి మహిళలు పాల్గొనాలని, కోటి మందిని కోటీశ్వరులుగా చేయాలని సంకల్పంతోని దర్పల్లి మండలం లో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఐకెపి డాక్రా గ్రూపులో ఉన్న మహిళలందరికీ జీరో వడ్డీ కింద అభివృద్ధి చేసుకునే పథకాలు ఉన్నాయని ఇంకా ఆర్టీసీ బస్సులను కూడా వారి ఆధీనంలో ఉంచి డబ్బు సంపాదించే మార్గాలు చాలా సుయిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉన్నామని అన్నారు. ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు కొత్తగా మహిళలకు ఏర్పాటు చేయడం జరిగిందని మన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆదేశాల మేరకు వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని దాంట్లో భాగంగా మీకు ఎల్లవేళల సహకారం ఉంటామని రాబోయే సీజన్లో అన్ని రకాలుగా ఆదుకుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఐకెపి జిల్లా సమైక్య ఎంపాలా రాధ, ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ గున్నయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోతన్న, మండల సమైక్య అధ్యక్షురాలు లావణ్య, ఏపిఎం సునీత, శాంత, గ్రామ సంఘం అధ్యక్షురాలు సౌజన్య, కవిత, లతా, వివోఏ నయీమ్, లక్ష్మణ్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమ నల్లా కనెక్షన్లతో

# మున్సిపాలిటీకి భారీ గండి

- సినర్జీ హెూమ్స్ కాలనీలో దారుణ పరిస్థితి - చోద్యం చూస్తున్న అధికారులు - అధికారుల కనుసన్నల్లో అక్రమ కనెక్షన్లు - ప్రకటనలకే పరిమితమవుచున్న అధికారుల ఆదేశాలు
- అమలుకు నోచుకోని చర్యలు - గత పాలనలో కుధేలైన రాష్ట ఆర్థిక పరిస్థితిని చక్కపెట్టేందుకు తంటాలు పడుతున్న ప్రభుత్వానికి సహకరించని అధికారులు
- వేసవి నేపద్యంలో నీటి చౌర్యాన్ని అరికట్టి అక్రమ నల్లా కనెక్షన్లపై చర్యలు తీసుకొని మున్సిపాలిటీ ఆధాయం పెంచాలి
- అక్రమ కనెక్షన్లతో నీటి చౌర్యానికి పాల్పతుచున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి - కాలం చెల్లిన పైపుల స్థానంలో కొత్త పైపుల ద్వార నీటి సరఫరా చేయాలి




**తుర్కయాంజాల్(ప్రశ్న న్యూస్)** ఎండలు ముదురుతున్న వేల క్రమేపి నీటి ఎద్దడి ప్రారంభమవుతున్న సమయంలో అక్రమ నల్లా కనెక్షన్‌లు కలకలం రేపుతున్నాయి. తుర్క యాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని సినర్జీ హెూమ్స్ కాలనీలో దాదాపు 70 శాతం అక్రమ నల్లా (కుళాయి) కనెక్షన్‌లతో నీటి చౌర్యాని పాల్పడుతున్నారని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేసారు. కొందరు అధికారులతో కుమ్మక్కై అక్రమ కనెక్షన్లతో నీటి చౌర్యానికి పాల్పడుతు మున్సిపాలిటి ఆధాయానికి భారీగా గండికొడుతున్నారు. మున్సిపాలిటి అధికారుల అండదండలతో అక్రమ నల్లా (కుళాయి) కనెక్షన్లు పొందుతుండగా ఇవి మున్సిపాలిటీలో నమోదు కాకపోవడం గమనార్హం. మున్సిపాలిటి నల్లా కనెక్షన్ పొందాలంటే నివాసానికి సంబందించిన ప్లాన్ తోపాటు నిర్ధేశించిన డబ్బును డిడి రూపంలో చెల్లించాల్సి ఉంది ఆతర్వాత మున్సిఫల్ అధికారులు క్షేత్రస్థాయిలో సమీక్షించుకొను అనుమతులతో పాటు నల్లాను ఏర్పాటు చేసి నిబందనల ప్రకారం దానికి మీటర్ బిగించి నీటి వాడకంపై నెల నెల బిల్లులు వసూల్ చేస్తుంటారు. కాని మున్సిఫల్ అధికారులను సంతృప్తి పరిస్తే చాలు అన్నితామై దొడ్డిదారిన నల్లా కనెక్షన్లు ఇస్తున్నారని సమాచారం. సినర్జి హెూమ్స్ కాలనీలో దాదాపు 125 ఇండ్లతో పాటు 3 అపార్ట్ మెంట్లు ఉన్నాయని, వీటిలో దాదాపు 70 శాతం వరకు అక్రమ కనెక్షన్లేనని, దీనిపై తాము ఎన్నోసార్లు మున్సిపాలిటీ అధికారులకు పిర్యాదు చేసినను వారి నుండి ఎలాంటి స్పందన లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ కుళాయి కనెక్షన్ల వల్ల నీటి వినియోగదారులే కాకుండా ప్రతి నెల మున్సిపాలిటి ఆధాయానికి భారీగా గండిపడుతుండడం గమనార్హం. మునిసిపాలిటీలో అక్రమ నల్లా కనెక్షన్‌లు ఉంటే చర్యలు తప్పవంటు అధికారులు హెచ్చరికలు జారీచేస్తున్నను అమలులో మాత్రం అడుగుముందుకు పడడం లేదు. గతంలో అక్రమ నల్లా కనెక్షన్‌లను క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించినను అక్రమంగా నీటి చౌర్యానికి పాల్పడే వారు ముందుకు రాకపోవడం గమనార్హం. అయినను అధికారుల అండదండలతో ఇప్పటికి అక్రమ కనెక్షన్ల పరంపర కొనసాగుతూనే ఉందని విమర్శలు వస్తున్నాయి. గత ప్రభుత్వ పాలనలో అప్పులకుప్పగా మారిన రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిని గాడిన పెట్టేందుకు పాలకులు తంటాలు పడుతుండగా స్వార్థ ప్రయోజనాలకు కోసం మున్సిపాలీటిల ఆధాయానికి గండి కొడుతు అక్రమాలకు పాల్పడుతున్న అధికారుల పనితీరు చర్చనీయాంశంగా మారింది. నిబందనల ప్రకారం మున్సిపాలిటీకి నిర్ధేశించిన రుసుము చెల్లించి ఇంటి ప్లాన్ ప్రకారం నల్లా కనెక్షన్ తీసుకోవాలి. మునిసిపాలిటీ అనుమతితో పన్ను చెల్లించే ఇళ్లకు మాత్రమే కనెక్షన్‌లు మంజూరు చేస్తారు. కానీ సినర్జీ హెూమ్స్ కాలనీలో దొడ్డిదారిన ఇచ్చిన నల్లా కనెక్షన్ల ఉదంతాలు వెలుగులోకి వస్తున్నాయి.

### మంచినీటికి ఇబ్బంది

వేసవి కాలం నేపద్యంలో ఉన్న కనెక్షన్‌లకే సమృద్ధిగా మంచినీరు సరఫరా చేయలేకపోతున్న పరిస్థితులు ఏర్పడుచున్నాయి. దానికి తోడు అక్రమ కనెక్షన్ల మూలంగా నీటి చౌర్యం పెరిగిపోవడం,అక్రమ కనెక్షన్లను గుర్తించి వారిపై చర్యలకు అధికారులు చోరవ చూపకపోవడంతో అక్రమ నీటి వినియోగం పెరిగి ప్రభుత్వ ఆధాయానికి గండి పడుతుంది. దీనిపై సంబందిత అధికారులకు ఎన్నోసార్లు పిర్యాదు చేసినను వారి నుండి స్పందన లేదు. ఈ సమస్య ఇలాగే కొనసాగితే అనధికార కనెక్షన్‌లు అధికమైతే మంచినీటికి ఇబ్బందులు తలెత్తనున్నాయి.

### లీకేజీలతో వృధా

అక్రమ కనెక్షన్లతో భారీగా నీటి చౌర్యాని పాల్పడుతుండగా దానికి తోడు పైపులు పగలడంతో త్రాగునీరు వృధా అవుతుంది. సినర్జీ హెూమ్స్ కాలనీలో గత 10 –15 సంవత్సరాల క్రితం మంచినీటి సరఫర కోసం వేసిన పైపుల నుండే నీటి సరఫర చేస్తుండడం గమనార్హం.

ఈ నీటి పైపులు గట్టితనాన్ని కోల్పోయి పగిలి పోతుండడం వల్ల త్రాగునీరు వృధా అవుతుందని సమాచారం. వెంటనే సంబందిత మున్సిపాలిటీ, వాటర్ వర్క్స్ అధికారులు స్పందించి ఆక్రమ నల్లా కనెక్షన్లపై స్పెషల్ డ్రైవ్ తో నీటి చౌర్యానికి పాల్పడుచు మున్సిఫాలిటీ ఆధాయానికి గండి కొడుతున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు ముక్తకంఠం కోరుచున్నారు.

# తాలు తప్ప లేకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలి

## - సన్నాలకు 500 రూపాయల బోనస్ తప్పకుండా పొందండి ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం సితాయిపేట్ గుడి తండాలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, రైతులు కష్టపడి పండించిన వరి పంటకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఉద్దేశంతో గుడి తండాలో కొనుగోలు కేంద్రంను ప్రారంభిస్తూ బాలరాజు మాట్లాడుతూ సన్నాళ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తున్న మన రేవంత్ రెడ్డి ఇచ్చారు. అయితే కొందరు రాలేదని గగ్గోలు పెడుతున్న వారికి సూచన ఏమిటంటే కొనుగోలు కేంద్రాలకు ఒక ట్యాగ్ నెంబర్ ఉంటుంది. ఆ ప్లేస్ లో వెళ్లి అక్కడి ఆర్డర్ పైనే సన్నపు వడ్లకు ప్రభుత్వం గుర్తింపు పొందుతుంది. మీరు అది కాకుండా వేరే చోట సన్నాఫ్ వడ్లు కాంట చేయిస్తే అట్రాక్షన్ సన్నం వడ్ల ఉన్న కోడ్ నెంబర్ లో ట్రక్ సీట్ తీసుకోవాలి. పోయిన సంవత్సరం పోయిన సీజన్ సన్నాలకు బోనస్ రాలేదని కొందరు రైతులు అంటున్నారు. అది ట్రక్ షీట్ ఏర్పాటు చేసేటప్పుడు వారికి సరిగా అర్థం కాక అలా జరిగింది. రైతులందరూ ముఖ్యంగా 500 బోనస్ పొందాలంటే కొనుగోలు కేంద్రం దారులు సరిగ్గా పాయింట్లోనే రసీదులు తీసుకోవాలి అప్పుడే 550 బోనస్ రైతుకు వస్తుంది. ఇంకా కాంగ్రెస్ ఏర్పడ్డ నుంచి మహిళలకు ఫ్రీ బస్సు, 200 యూనిట్ కరెంటుకు ఫ్రీ, సన్న వడ్ల రైతులకు 500 బోనస్ ఇలా ఎన్నో పథకాలు ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాలరాజ్ , ధర్పల్లి సొసైటీ చైర్మన్ చెలిమెల మల్లికార్జున, నిజాంబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగిత్య నాయక్ , డైరెక్టర్లు విట్టల్ నాయక్, శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మాలవత్ రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్, నాయకులు లోకిడి రాములు, సభవత్ మొతీరామ్ నాయక్, మోహన్, రాజు, తండ పెద్దమనుషులు వసంధ్ రావు నాయక్ వల్య నాయక్ హాట్య నాయక్ సంతోష్ నరేందర్ మంగులల్ పరశురామ్ సేవ్య రాములు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తండ పెద్దమనుషులు తదితరులు పాల్గొన్నారు.

# 131 రోజుల తర్వాత..

## నిరాహార దీక్ష విరమించిన రైతు నాయకుడు జగ్జీత్ సింగ్

చండీగఢ్: పంజాబ్‌కు చెందిన రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్వాల్ 131 రోజుల తర్వాత నిరాహార దీక్షను విరమించారు. అయితే డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని రైతు సంఘాలను కోరారు. పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)పై చట్టపరమైన హామీ, ఇతర రైతు సమస్యలపై కేంద్ర ప్రభుత్వం చర్యల కోసం గత ఏడాది నవంబర్ 26న జగ్జీత్ సింగ్ దల్వాల్ నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. అయితే ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో రైతు సంఘాలు ఆందోళన చెందాయి. ఈ నేపథ్యంలో ఫతేగఢ్ సాహిబ్ జిల్లాలోని సిర్హింద్‌లో కిసాన్ మహాపంచాయత్ నిర్వహించారు. జగ్జీత్ సింగ్ దల్వాల్ నిరాహార దీక్ష ముగించాలని రైతుల సమావేశంలో కోరారు. ఈ నేపథ్యంలో శనివారం హాస్పిటల్ నుంచి ఇంటికి చేరుకున్న జగ్జీత్ సింగ్ దల్వాల్, రైతుల విన్నపం మేరకు ఆమరణ నిరాహార దీక్షను ఆదివారం ముగించారు. అయితే డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని రైతు సంఘాలను ఆయన కోరారు.

మరోవైపు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు కూడా నిరాహార దీక్షను విరమించాలని జగ్జీత్ సింగ్ దల్వాల్‌ను శనివారం కోరారు. రైతుల డిమాండ్లపై రైతు సంఘాల ప్రతినిధులతో మే 4న కేంద్ర ప్రభుత్వం చర్చలు జరుపుతుందని బిట్టు హామీ ఇచ్చారు. 'మీ ఆరోగ్యం చాలా ముఖ్యం. పంజాబ్ ప్రజలకు మీ జీవితం విలువైనది. రైతులు, రైతు కూలీల పోరాటానికి మీ నాయకత్వం ఎల్లప్పుడూ అవసరం' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

## యాదగిరిగుట్టలో

# కనువిందుగా సీతారాముల కల్యాణం

యాదగిరిగుట్ట,: యాదగిరిగుట్ట ఆలయ అనుబంధ శ్రీపర్వతవర్ధనీ సమేతరామలింగేశ్వర స్వామివారి ఆలయంలో శ్రీసీతారామచంద్రస్వామివారి కల్యాణోత్సవం కనువిందుగా సాగింది. ఆదివారం ఉదయం ప్రాతఃకాలం, మధ్యాహ్న పూజల అనంతరం సీతారామచంద్రస్వామివారిని దివ్య మనోహరంగా అలంకరించి శివాలయ తిరువీధుల్లో ఊరేగించారు. అనంతరం కల్యాణ మండపంలో వేంచేపు చేసి కల్యాణ క్రతువును ప్రారంభించారు. మొదటగా విఘ్నేశ్వర సంకల్పం, పూజలు జరిపారు. వేదమంత్ర పూతమైన జలాలతో ఆలయ ప్రాంగణంలో సంప్రోక్షణ గావించారు. స్వామి, అమ్మవార్లకు రక్షాసూత్రధారణ చేసిన శివాలయ ప్రధానార్చకులు వేద ప్రాశస్త్యమైన మంత్రోచ్ఛరణలతో స్వామివారికి యజ్ఞోపవిత్రధారణ తంతు నిర్వహించారు. సీతారామచంద్రుడి పాదప్రక్షాళన చేసిన అనంతరం కన్యాదాన తంతును నిర్వహించారు. వధూవరులు శ్రీరామచంద్రస్వామి, సీతాదేవి అమ్మవార్ల శిరస్సులపై జీలకర్ర, బెల్లం ఆలంకరించే కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీరామచంద్రమూర్తి లోక కల్యాణార్థం జనక మహారాజు తనయ సీతాదేవి అమ్మవారి మెడలో మధ్యాహ్నం ఒంటి గంటకు అభిజిత్ లగ్న సుముహూర్త శుభఘడియలలో మాంగళ్యధారణ చేశారు. కల్యాణ దంపతులపై ముత్యాల తలంబ్రాలను పోశారు. శ్రీసీతారామచంద్రస్వామి వారి కల్యాణవైభవాన్ని ఆలయ ప్రధానార్చకులు నల్లనఘళ్ లక్ష్మీనరసింహచార్యులు భక్తులకు వివరించారు. అనంతరం చతుర్వేద పారాయణం, ఆశీర్వచనం చేసి స్వామివారి నివేదన, తీర్థప్రసాద వితరణ గావించారు. స్వామివారి కల్యాణతంతుకు చూసి భక్తులు ఆనంద పరవశం పొందారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతరావు దంపతులు, ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, ఈవో భాస్కర్‌రావు, డీఈవో దోర్బాల భాస్కర్ శర్మ, శివాలయ ప్రధానార్చకులు గౌరీభట్ల నర్సింహ్మారాములు శర్మ, ప్రధాన పురోహితులు గౌరిభట్ల సత్యనారాయణశర్మ, పురోహితులు నాగరాజు శర్మ, శ్రీధర్ శర్మ, శ్రీనివాస శర్మ ఆలయ అర్చకులు, ఏఈవోలు, పర్యవేక్షకులు, అధికారులు పాల్గొన్నారు.

# సీతారాముల కల్యాణం పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే



చంపాపేట, : చంపాపేట డివిజన్ పరిధిలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కర్మన్‌ఘాట్‌లోని శ్రీ ధ్యానాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో, అదే విధంగా అంజిరెడ్డి కాలనీ పార్క్‌లో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ లావణ్య పర్యవేక్షణలో ఆదివారం శ్రీ సీతారాముల కల్యాణం కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కమల దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. భారీ ఊరేగింపు మధ్య స్వామి వారి పట్టు వస్త్రాలు, తలంబ్రాలను ఎమ్మెల్యే దంపతులు కల్యాణ మండపానికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే దంపతులు అంతకుముందు ధ్యానాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులకు వేదపండితులు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

## కేంద్రమంత్రి పక్షాన పట్టు వస్త్రాలను స్వామివారికి అందజేసిన భాజపా శ్రేణులు



వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ రాజన్న క్షేత్రంలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించిన రాములోరి కళ్యాణ వేడుకలకు కేంద్రమంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ సౌజన్యంతో సమకూర్చిన పట్టు వస్త్రాలను స్వామి- అమ్మవార్లకు వేములవాడ పట్టణ భాజపా నాయకుల చేతులమీదుగా ఆలయ కార్యనిర్వహణాధికారి వినోద్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో భాజపా మాజీ జిల్లాధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, భాజపా పట్టణాధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, జిల్లా కార్యదర్శి రేగుల మల్లిఖార్జున్, శ్రీకాంత్, అన్నం నర్సయ్య, పిన్నింటి హన్మాండ్లు, తదితర భాజపా నాయకులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక లొంకకేసారం గ్రామం.

**హిందూ సంప్రదాయ పండుగలలో ముస్లింల సహకారం.**

**గత ఆరు ఏళ్లుగా వైభవంగా సీత రాముల కళ్యాణం.**



మంథని (ప్రశ్న న్యూస్) రామగిరి మండలం లొంకకేసారం గ్రామ నడిబొడ్డున నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారామ కళ్యాణం వైభవంగా నిర్వహించారు. 10 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆలయంలో ఆరు సంవత్సరాల నుండి గ్రామస్తులు అందరూ కలిసి ప్రతి దైవ కార్యక్రమం సంతోషంగా, వైభవంగా జరుపుకుంటారు. మత సామరస్యానికి ప్రతీకగా లొంకకేసారం గ్రామం చెప్పవచ్చు. తెలంగాణ ఏర్పడిన తదుపరి ఏర్పడిన చిన్న నూతన గ్రామ పంచాయతీ మొదటి సర్పంచిగా ఎన్నికైన ముస్లిం మతానికి చెందిన ఎండి మంజూరుతో పాటు, ఇతర ముస్లిం గ్రామస్థులు ప్రతి హిందూ పండగ, పూజలు, ఉత్సవాలలో లొంకకేసారం గ్రామ ప్రజలలో మమేకమై అన్ని రకాలుగా సహకరిస్తుంటారు. యధావిధిగా ఈ సంవత్సరం కూడా జరిగే ఉత్సవాలలో పాల్గొన్న భక్తులు గ్రామ ప్రజలందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

గ్రామంలోని ప్రజలందరూ పాల్గొని కార్యక్రమం ఖర్చులకు తమ వంతు శక్తికొలది ధన, వస్తు రూపేనా చందాలు పోగేసుకుని సంతోషంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. ఈయేడు కూడా ఆలయ పూజారి కోవెల శ్రీనివాసాచార్యులు, అర్చకులు కంజర్ల వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా, వేద మంత్ర ఉచ్చరణలతో వైభవంగా సీతారాముల కళ్యాణం నిర్వహించగా ఒజ్జ స్వర్ణలత-సురేష్ దంపతులు రాముని తల్లి తండ్రులుగా, వీరవేని సౌందర్య-శ్రీనివాస్ దంపతులు సీతాదేవి తల్లితండ్రులుగా వ్యవహరిస్తూ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ వేదిక ముందు కూర్చుండి ఆలయ కమిటీ సేవకులు అందించిన రామరసం సేవిస్తూ కళ్యాణం అయ్యేంతవరకు భక్తిశ్రద్ధలతో తిలకించి, కళ్యాణం అనంతరం స్వామివార్లను దర్శనం చేసుకుని కట్న కానుకలు సమర్పించుకొని, అక్షింతలు తీసుకొని, ప్రసాద భోజనాలు స్వీకరించారు.

## శ్రీకాళహస్తిలో ఘనంగా

### భారతీయ జనతా పార్టీ బీజేపీ 44వ దినోత్సవం




శ్రీ కాళహస్తి(ప్రశ్న న్యూస్) బీజేపీ 44వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బేరివారిమండపం కూడలిలో బీజేపీ జెండాను ఎగురవేసి స్థానిక కోలాఆనంద్ అధ్యక్షతన ఘనంగాఈ వేడుకలలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు స్థానిక బేరివారిమండపం కుడలి నందు బీజేపీ జెండాను ఎగురవేసి స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలతో కలిసి మిఠాయిలు పంచుకున్నారు. ఘనంగా భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవం శ్రీ కాళహస్తిలో అనంతరం నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన నాయకులు పాల్గొన్నారు. ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నేడు దేశంలోనే బలమైన పార్టీగా ఎదిగిందన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ 44 ఏళ్ల బీజేపీ ప్రయాణాన్ని ప్రస్తావించారు.

రెండు సీట్లతో ప్రారంభమైన బీజేపీ నేడు దేశంలోనే బలమైన పార్టీగా ఎదిగిందన్నారు దేశంలోని యువత తమ కలలను సాకారం చేసి 21వ శతాబ్దంలో భారతదేశానికి బలమైన నాయకత్వాన్ని అందించగల సత్తా ప్రధాని నరేంద్ర మోదిలో మాత్రమే ఉందన్నారు దేశంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏ రాజకీయ పార్టీ తీసుకోని విధంగా నిర్ణయాలు తీసుకుని చరిత్రనే తిరగరాసిందన్నారు బీజేపీ తన అభివృద్ధి దృక్పథం సుపరిపాలన జాతీయవాద విలువలకు ఎల్లప్పుడూ అంకితమై ఉండటం మనందరికీ గర్వకారణమన్నారు.

దేశంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏ రాజకీయ పార్టీ తీసుకోని విధంగా నిర్ణయాలు తీసుకుని చరిత్రనే తిరగరాసిందన్నార.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ కూటమికి 400 పైచిలుకు స్థానాలు కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మధ్యాహ్న భోజనం కార్మికులకు రూ.10 వేల వేతనం అమలుకు కృషి చేస్తా

- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ :ఆది శ్రీనివాస్
- పెండింగ్ బిల్లులు చెల్లించాలని డి ఈ ఓ కు మౌఖిక ఆదేశాలు జారీ
- మిడ్డే మీల్స్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆదికి వినతి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి : కడారి రాములు



వేములవాడ, (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లాలో పని చేస్తున్న మధ్యాహ్న భోజనం కార్మికుల పలు సమస్యలను పరిష్కరించాలని ఆదివారం వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది. శ్రీనివాస్ కు ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘం ,తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సభ్యులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా మిడ్డే మీల్స్ కార్మికులకు నెలకు రూ.10 వేలు వేతనాన్ని ఇస్తామని, ఇప్పటి వరకు అమలు చేయలేదని,అలాగే పెండింగ్ లో ఉన్న కార్మికుల వేతనాలు, పెండింగ్ బిల్లులు చెల్లించాలని విప్ ఆది శ్రీనివాస్ కు ఇచ్చిన వినతిపత్రం లో పేర్కొన్నట్లు వెల్లడించారు. తక్షణమే ఆది శ్రీనివాస్ స్పందించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి సత్వరమే కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకత్వానికి హామీ ఇచ్చారు.

అనంతరం పెండింగ్ జీతాలు, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని జిల్లా విద్యాధికారితో ఫోన్లో మాట్లాడి మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మిడ్ డే మీల్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, నాయకులు బీరెడ్డి లక్ష్మి, నర్సవ్వ, పుష్పలత, లింగంపల్లి లక్ష్మి, పల్లె బాలలక్ష్మి, పల్లె మహేశ్వరి ,రజిత, శంకరవ్వ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో శ్రీరామనవమి వేడుకలు పారవశ్యంలో భక్తులు



శ్రీకాళహస్తి( ప్రశ్న న్యూస్ ) శ్రీకాళహస్తిలో సీతారామ ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై కొలువుదీర్చారు. వేదపండితులు.శ్రీ సీతారాముల కళ్యాణం కన్నులపండువగా నిర్వహించారు. కళ్యాణోత్సవానికి ముందుగా లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పం పాటించి కళ్యాణోత్సవ కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతికి పూజ, వృద్ధి అభ్యుదయాలను కాంక్షిస్తూ పుణ్యాహవాచనం, కంకణపూజ, యజ్ఞోపవీత పూజ, నూతన వస్త్ర సమర్పణ, వరపూజ, ప్రవర పఠన, మాంగల్య పూజ, శ్రీ సీతాదేవికి మాంగల్య ధారణ, తలంబ్రాలు, మొదలైన కార్యక్రమాలతో శాస్త్రోక్తకంగా సాంప్రదాయబద్ధంగా కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతా రామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం దేవస్థానం ఘనంగా నిర్వహించింది. దేవస్థానానికి అనుబంధ అలయమైన ప్రసన్న వరదరాజస్వామి ఎదురుగా సీతారామ ఆలయంలో ఉదయం నుండి శ్రీ సీతారామస్వామికి విశేష పూజలు నిర్వహించారు. పూజలనంతరం శ్రీ సీతారాముల కళ్యాణం కన్నులపండువగా నిర్వహించారు.మాంగల్య పూజ, శ్రీ సీతాదేవికి మాంగల్య ధారణ, తలంబ్రాలు,మొదలైన కార్యక్రమాలతో శాస్త్రోక్తకంగా సాంప్రదాయబద్ధంగా కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని దేవస్థానం అధికారులు, సిబ్బంది స్థానికులు భక్తులు తిలకించారు అనంతరం దేవస్థానం భక్తులకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ బాపిరెడ్డి కృష్ణారెడ్డి టిడిపి నాయకులు బిజెపి కోలా ఆనంద్ ఎమ్మెల్సీ సోము వీర రాజు జనసేన పార్టీ వినీత కోట దంపతులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం





కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ లో సీత రాముల కళ్యాణ మహోత్సవం వైభవం గా జరిగింది. ఆదివారం రామనవమిని పురస్కరించుకొని డివిజన్ పరిధిలో ని పిజేఆర్ నగర్ కాలనీ వాసుల ఆహ్వానం మేరకు కల్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్వారీ శశిధర్ ముఖ్యఅతిది గా పాల్గొని. సీత రాములకు దర్శించుకుని సమస్త మానవాళి సుఖసంతోషాలతో అష్టశ్వర్యలతో తులతూగాలని, డివిజన్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలని కోరుకొని, అందరికి శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు సంగమేష్, ఆగ్రా వాసు, సుధాకర్, మహేష్, తరుణ్, కాలనివాసులు గోపి, టీ. నర్సింహా యువకులుశివ, నాగయ్య, నవీన్ ,శ్రీపాద్, హరి, వినయ్, సిరాజ్ ,శ్రీనివాస్, బన్నీ, నర్సింహా, వేణు ,జాని రామ భక్తులు, టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయతకు ప్రతి రూపం-ధర్మ పోరాటానికి నాంది-యువతకు ఆశాజ్యోతి-భాజపా

- **భాజపా పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్**
- **ఘనంగా భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**





వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద, వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి 5,6 వార్డులలో ఆదివారం భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను భాజపా వేములవాడ పట్టణాధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో భాజపా కాషాయ జెండా ఎగురవేసి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాజపా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర ప్రజలకు భాజపా 45 వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, "భారతీయతకు ప్రతి రూపం-ధర్మ పోరాటానికి నాంది-యువతకు ఆశాజ్యోతి భారతీయ జనతా పార్టీ"అని అభివర్ణించారు. దేశ స్వాభిమానం,సంస్కృతి,సేవా భావన,అభివృద్ధి మార్గంలో అడుగులు వేసిన ఒక మహానాయకత్వ ఉద్యమానికి పుట్టినరోజు అని కొనియాడారు. "సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్,సబ్‌కా విశ్వాస్" అనే మూల సూత్రంతో బీజేపీ నాడు ప్రారంభమై,నేడు ప్రపంచం గర్వించే నరేంద్రమోడీ లాంటి అనేక మంది వ్యక్తులు నాయకత్వాన్ని దేశానికి అందిస్తూ ముందుకు సాగుతోందన్నారు. అనంతరం భాజపా రాష్ట్ర నాయకులు ఎర్రం మహేష్ మాట్లాడుతూ భాజపా పార్టీ ఒక రాజకీయ శక్తి మాత్రమే కాకుండా,మోదీ దృఢ నాయకత్వంలో దేశం స్వాభిమానంతో నిలబడి, ప్రపంచంలో భారత్ గొప్పతనాన్ని చాటుతున్న తరుణంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి ఆశయాలకు బీజేపీ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లాడి రమేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, రేగుల రాజు, పట్టణ ఉపాధ్యక్షులు ఆనం నర్సయ్య, కార్యక్రమం కన్వీనర్ బుర్ర మహేష్ గౌడ్, తడుక రాజు, రేగుల సంతోష్ బాబు, శ్రీకాంత్, శంకర్, లక్ష్మీరాజు,వైభవ్ బాలరాజు, బండ మల్లేశం,ఏరెడ్డి రాజిరెడ్డి, చారి, బూత్ అధ్యక్షులు, తదితర భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనుల పండుగ రాములోరి కళ్యాణం



మేడ్చల్( ప్రశ్న న్యూస్) మేడ్చల్ గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలతోపాటు మేడ్చల్ మండలంలో శ్రీరామనవమి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గుండ్ల పోచంపల్లిలో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో విక్రమ్ రెడ్డి, బుద్ధి శ్రీనివాస్ మోహన్ రెడ్డి, దొడ్ల మల్లికార్జున్, కృష్ణా రెడ్డి, సరస్వతి, రవీందర్ గౌడ్ శ్రీధర్, శ్రీనివాస్, సురేష్, మధు, నాగరాజు, నవీన్, వసంతారెడ్డి

## శ్రీసీతారామ కళ్యాణం నిర్వహిచడంతో సకల సంపదలు సిద్దిస్తాయి: శ్రీరాంశర్మ



బడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) శ్రీరామనవమి సందర్భంగా వాడవాడల శ్రీసీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. బడంగ్ పేట్ మున్సిఫల్ కార్పోరేషన్ పరిధిలోని శ్రీసాయిబాలాజీ హోమ్స్ పేస్ 2 రోడ్ నంబర్ 10 లో వేద పండితులు శ్రీరాం శర్మ తన స్వగృహంలో లోక కళ్యాణార్థం శాస్తోక్తంగా నిర్వహించిన శ్రీసీతారాముల కళ్యాణం కన్నుల పండగగా జరిగింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో సీతా రాముల ఉత్సవ విగ్రహాలకు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాంశర్మ మాట్లాడుతు శ్రీసీతారాముల కళ్యాణం నిర్వహించడం వల్ల సకల సంపదలు సిద్దిస్తాయని, రామ నామస్మరణ ఉచ్చారణతో పాపాలు తొలిగిపోయి సకలసౌఖ్యాలు సొంతమవుతాయని అన్నారు.

## పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**- కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం**

**- భారీ సంఖ్యలో హాజరైన భక్తులు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది.కళ్యాణ మహోత్సవనికి ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కుటుంబ సమేతంగా వేములవాడ మున్సిపల్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ప్రభుత్వ విప్ కుటుంబ సమేతంగా దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం స్వామివారి కళ్యాణాన్ని తిలకించి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# బడుగు, బలహీన వర్గాలకు మేలు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం

**-సన్న బియ్యం పంపిణీ పట్ల మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం**

**- మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథని (ప్రశ్న న్యూస్) బడుగు, బలహీన వర్గాలకు మేలు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మంథని మండలం పుట్టపాక గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చాట్లపల్లి సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం సందర్భంగా శ్రీధర్ బాబు చిత్రపటానికి సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, గ్రామస్తులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ పేదవారు కూడా సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతోనే రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ఇందులో భాగంగానే రేషన్ కార్డులో ఉన్న ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సన్న బియ్యం పంపిణీ వల్ల ప్రభుత్వంపై 3వేల నుంచి 4 వేల కోట్ల అదనపు ఆర్థిక భారం పడుతున్నా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికే తమ ప్రభుత్వం ముందడుగు వేసిందని అన్నారు. పేదవారికి సన్న బియ్యం పంపిణీ చేసేందుకే రైతులకు 500 బోనస్ ఇచ్చి సన్నవడ్లు పండించడానికి వారిని ప్రోత్సహిస్తుందని అన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఐలి శ్రీనివాస్, కల్వల రాజేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సవాయి గట్టయ్య, ఇల్లుటం వెంకటేశం, అవునురి రాజేశం, కన్నూరి రవి, రాజబాబు, చంద్ర మూర్తి, కొత్త ప్రవీణ్, సిరిశెట్టి అశోక్, సదానందం, ముప్పిడి సురేష్, మరిశెట్టి కుమార్, మహిళా అధ్యక్షురాలు హుస్సేన్ బి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అగ్రహారం శ్రీ హనుమాన్ దేవాలయం లో రాములోరి కళ్యాణం



వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలం,అగ్రహారం లోని శ్రీ హనుమాన్ దేవాలయంలో ఆదివారం శ్రీ సీతారామచంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవం ఆలయ అర్చకులచే అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి నాగారపు శ్రీనివాస్, ఆలయ వ్యవస్థాపక వంశీయ ధర్మకర్త గౌరీశెట్టి మహేందర్, ఆలయ మాజీ ధర్మకర్త చేపూరి నాగరాజు, ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర...తాగునీరు పంపిణీ

**- 3000 మందికి పైగా భక్తులకు అన్నప్రసాద వితరణ - "మన చారిటబుల్ ట్రస్ట్"సభ్యులు**

వేములవాడ,(ప్రశ్న న్యూస్) దక్షిణ కాశీగా పేరు గాంచిన, ప్రసిద్ధ శైవక్షేత్రమైన వేములవాడ పట్టణానికి చెందిన "మన చారిటబుల్ ట్రస్ట్"ఆధ్వర్యంలో ఆదివారం శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకొని మంటప హనుమాన్ ఆలయం సమీపంలో భక్తులకు "ఉచిత పులిహోర-తాగునీరు",అన్నప్రసాదాలు వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాదాపు మూడు వేల మందికి పైగా భక్తులకు అన్నదాన, పులిహోర, తాగునీరు సేవా కార్యక్రమాలను అందించారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ఆదివారం అన్నదాన సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యులైన దాతలందరికీ మన చారిటబుల్ ట్రస్ట్ పక్షాన పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, ఇదేస్ఫూర్తితో దాతలు సహకారం అందిస్తే అన్నార్థులకు



అన్నదానం, ఆపదలో ఉన్న వారికి అనేక సామాజిక సేవా



కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

## కామ్రేడ్ బి టి రణదీవే స్ఫూర్తితో కార్మిక రాజ్య స్థాపన కై కృషి



మంథని ( ప్రశ్న న్యూస్) మంథనిలో మంథని విద్యార్థి యువత కార్యాలయంలో కామ్రేడ్ బీటీ రణదీవే వర్ధంతి కార్యక్రమాన్ని సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమార్ స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ భారత కార్మిక ఉద్యమ నిర్మాత కామ్రేడ్ బిటి రణదీవే స్వాతంత్ర పోరాటంలో పాల్గొంటూ కార్మిక కష్టజీవుల హక్కుల కోసం రాజిలెని పోరాటాలు నిర్వహించారని అన్నారు.ఈ దేశంలో కార్మిక సంఘాలకు కేంద్రబిందువుగా ఉన్న విప్లవకర ట్రేడ్ యూనియన్ సీఐటీయూ ని స్థాపించడంలో కామ్రేడ్ రణదీవే ప్రముఖ పాత్ర వహించారని అన్నారు ఆర్థిక పోరాటాలతో పాటు సామాజిక సాధన కోసం కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాల నిర్వహించాలని అన్నారు ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ఈ దేశంలో కార్మిక రాజ్య స్థాపన కోసం పోరాటాలను కొనసాగిస్తామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, సిపెల్లి రవీందర్, సహాయ కార్యదర్శి జి జ్యోతి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ ,నాయకులు ఆర్ల సందీప్, జి.సురేష్, పాల్గొన్నారు

# అత్యంత వైభవోపేతంగా శ్రీ రాములోరి కళ్యాణం

**- ముక్కంటి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం - అర్ధనారీశ్వరున్ని మనువాడిన జోగినీలు**

**- రాజన్న క్షేత్రంలో ఘనంగా "శ్రీ రామ నవమి" వేడుకలు - వేలాదిగా తరలివచ్చిన భక్తులు,హిజ్రాలు,జోగినీలు**





వేములవాడ, (ప్రశ్న న్యూస్) దేశవ్యాప్తంగా ఆదివారం శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు కడు రమణీయంగా జరిగాయి.దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ప్రముఖ శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయం 11:55గంటలకు అభిజిత్ లగ్న సుముహూర్తాన శ్రీ సీతా రామచంద్రస్వామి వార్ల దివ్య కళ్యాణ (భక్తోత్సవం) క్రతువును ఆలయ అర్చకులు ఈశ్వరీగారి సురేష్,చంద్రగిరి శరత్,గోపన్నగారి చందు, గణేష్,రాజు,గర్షకుర్తి శ్రీధర్ ల బృందం చేతులమీదుగా నిర్వహించగా రాచకొండ భాను-కాంతి దంపతులు కన్యాదాతలుగా వ్యవహరించారు. అంతకుముందు ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయ అర్చకులు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి పంచోపనిషత్ ద్వారాభిషేకం వేద మంత్రాలతో నిర్వహించారు.



అనంతరం ఆలయంలోని శ్రీ సీతారామచంద్రస్వామి మూల మూర్తికి కళ్యాణం నిర్వహించిన అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి వారల ఉత్సవమూర్తులను ఆలయ వెనుక భాగంలోని చైర్మన్ గెస్ట్ హౌస్ వద్ద అందంగా అలంకరించిన కళ్యాణ వేదికపై కళ్యాణాన్ని అర్చకులు వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం పూర్ణాహుతి నిర్వహించి, సాయంత్రం రథోత్సవం,రాత్రి డోలోత్సవం(వసంతోత్సవం) అంగరంగ వైభవంగా నిర్వహించారు.

### - వేలాదిగా తరలివచ్చిన భక్తులు, జోగినీలు

శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలను తిలకించేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా వేసవి నేపథ్యంలో త్రాగునీరు, మజ్జిగ,అరటి పండ్లు అందజేశారు.కళ్యాణం అనంతరం ఆలయ పార్కింగ్ ప్రదేశంలో దేవస్థానం తరపున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.వేడుకలకు మొత్తం 50వేల మంది భక్తులు హాజరైనట్లు ఆలయ ఈ.ఓ. వినోద్ రెడ్డి తెలిపారు.

### - అర్ధనారీశ్వరుడిని మనువాడిన జోగినీలు

వేములవాడ రాజన్న ఆలయంలో ప్రతి ఏటా ఎంతో వైభవంగా నిర్వహించే శ్రీరామనవమి వేడుకల సందర్భంగా జోగినీలు, హిజ్రాలు రాజన్నను మనువాడడం ఆనవాయితీగా వస్తోంది.ఈ నేపథ్యంలో ఆదివారం ఆలయంలో జరిగిన వేడుకల



సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చి ఆ పరమశివున్నే వరుడుగా భావించి మంగళసూత్రం ధరించి వివాహమాడారు. ఒకరిపై ఒకరు తలంబ్రాలు చల్లుకొని భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా అర్ధనారీశ్వరున్ని తమలో సగంగా భావించి హిజ్రాలు, జోగినీలు పెళ్లి చేసుకోవడం రాజన్న ఆలయంలో ఆవిష్కృతమయ్యే అరుదైన దృశ్యం. దీంతో కళ్యాణానికి వచ్చిన భక్తులందరూ హిజ్రాలు,జోగినీల పెళ్లి వేడుకలను తిలకించేందుకు అమితాసక్తి చూపారు. మొత్తం కళ్యాణ వేడుకల్లో హిజ్రాలు, జోగినీల కళ్యాణ క్రతువు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

### - పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్...! కేంద్రమంత్రి బండి సంజయ్..!!

వేడుకల్లో భాగంగా ప్రతి ఏడాది వలే ఈ ఏడాది సైతం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులతో కలిసి మున్సిపల్ కార్యాలయం నుండి ర్యాలీగా తరలివచ్చి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మున్సిపల్ కార్యాలయం తరపున కమీషనర్ అన్వేష్ కార్యాలయ అధికారులు, సిబ్బందితో కలిసి పట్టు వస్త్రాలు సమర్పించారు.అలాగే కేంద్ర ప్రభుత్వం తరపున కేంద్ర మంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఆదేశాల మేరకు స్థానిక బీజేపీ నాయకులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

### - మంత్రి పొన్నం ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

వేసవి కాలం నేపథ్యంలో వేలాది సంఖ్యలో తరలివచ్చిన భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఆలయ పార్కింగ్ ప్రదేశంలో ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించి వేడుకల్లో పాల్గొన్న భక్తులకు స్వయంగా మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు.

## మంథనిలో ఎటు చూసినా కళ్యాణ వైభోగమే.

**సీత రాముల కళ్యాణంలో మాజీ ఎమ్మెల్యే. పుట్ట మధుకర్.**



మంథని ( ప్రశ్న న్యూస్) శ్రీరామనవమి సందర్భంగా మంథని నియోజకవర్గంలోని ఆయా ఆలయాల్లో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. మంథని మున్సిపల్ పరిధిలోని హనుమాన్‌నగర్, శ్రీరామ్ నగర్ , మంథని మండలం మైదుపల్లి గ్రామంలో. ముత్తారం మండలం లక్కారం గ్రామంలో రామగిరి, మండలం రామయ్య పల్లె గ్రామాల్లోని హనుమాన్, కోదండ రామాలయాల్లో సీతారాముల కళ్యాణం వేదపండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని సీతారాముల కళ్యాణం తిలకించారు.

# మొద్దు నిద్రలో టౌన్ ప్లానింగ్ విభాగం

- మామూళ్ల మత్తులో కింది స్థాయి సిబ్బంది, అధికారులు
- టౌన్ ప్లానింగ్ విభాగంలో రాజ్యమేలుతున్న అవినీతి
- మామూళ్ల మైకంలో కూల్చివేతలు మరిచిన అధికారులు
- ప్రజల ఫిర్యాదులు పత్రికల్లో కథనాలు అధికారుల్లో మాత్రం స్పందన కరువు
- మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నా లేనట్టేనా.?
- అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు
- క్షేత్రస్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారులు పర్యటించరు. చైన్ మెన్ లదే రాజ్యం


ప్రజాప్రశ్న

ఉప్పల్ భగాయత్‌లో

పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ షెడ్లు




ప్రజాప్రశ్న

ఉప్పల్ సర్కిల్ పరిధిలో

అక్రమ నిర్మాణాలపై చర్యలేవి.?


ప్రజాప్రశ్న

సెక్షన్ ఆఫీసర్ కనుసైగల్లో

అక్రమ నిర్మాణాలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ సర్కిల్ పరిధిలో భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన అక్రమ నిర్మాణాల పరంపర కొనసాగుతుంది. ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తున్న చర్యలు తీసుకోవలసిన టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరేతినట్టుగా వ్యవహ రిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు అక్రమ నిర్మాణాల పై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక భారీగా లంచాలకు అలవాటు పడి ఉన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాల పై పత్రికల్లో కథనాలు వచ్చిన ఒక నోటీసు జారీ చేసి టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాదారులకు అమ్ముడుపోయి పూర్తిగా సహకరిస్తున్నారు. అంటే ఎంత భారీ స్థాయిలో లంచాలకు అమ్ముడుపోతున్నరనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలను కూల్చి వేయడానికి ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహించడం టౌన్ ప్లానింగ్ ఉన్నత అధికారులు డ్యూటీ అడ్డుపెట్టుకొని అందిన కాడికి దండుకుంటున్నారని అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోకపోవడంతో అధికారులపై ప్రజలు విసిగి చెంది, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదులు ప్రజల నుండి భారీగా అందుతున్నాయి. ఉప్పల్ సర్కిల్లో నాలుగు డివిజన్లో అక్రమ నిర్మాణాలు భారీగా జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకుండా ఉండడానికి మతలబ్ ఏమిటో తెలియడం లేదని, ఉప్పల్ సర్కిల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు డ్యూటీలు చేస్తున్నారా లేదా అని అనుమానం కలుగుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాను. ఫిర్యాదు చేసిన స్పందించకుండా ఉంటున్నారంటే రాజకీయ నాయకుల అండదండలు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఉన్నాయా.? అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసిన స్పందించకపోవడానికి గల కారణం ఏమిటి.? ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న ప్రభుత్వ ఆదానికి భారీగా గండి కొడుతూ అధికారులు అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారా అని ప్రజల ప్రశ్నిస్తున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రజా సమస్యలను తీర్చడంలో ఫిర్యాదుల పై స్పందించాలన్న ఉద్దేశంతో ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన అందులో అక్రమ నిర్మాణాల పై స్థానికులు ఫిర్యాదు చేసిన ఆర్టీఐ ద్వారా అక్రమ నిర్మాణాలపై సమాచారాన్ని ఇవ్వాలని కోరిన ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం స్పందించడం లేదని, ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన, టౌన్ ప్లానింగ్ అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదంటే ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రభుత్వ జీతాలు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ తమ ఆదాయాన్ని పెంచుకుంటున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉప్పల్ భగయత్ లో అనుమతులకు విరుద్ధంగా షెడ్ల నిర్మాణం జరుగుతున్న పట్టించుకోవడంలేదని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై అక్రమ షెడ్లపై చర్యలు తీసుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారుల పై శాఖ పరమైన విచారణ చేపట్టి ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్న, నిర్మాణాల పై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ట్రంప్ విధానాలపై

# విదేశీ నగరాల్లోనూ నిరసనలు

- ప్రభుత్వ కోతలను, వాణిజ్య సుంకాలను వ్యతిరేకిస్తున్న అమెరికన్లు
- ట్రంప్ విధానాలను ఖండిస్తూ యూరప్ నగరాల్లోనూ ర్యాలీలు
- దిగజారుతున్న ట్రంప్ ఆమోద రేటింగ్




**అమెరికా (ప్రశ్న న్యూస్)** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలను వ్యతిరేకిస్తూ లండన్, బెర్లిన్ వంటి యూరోపియన్ నగరాల్లో కూడా నిరసనలు జరిగాయి. ట్రంప్ ఒక రాజ్యాంగ సంక్షోభాన్ని సృష్టించారని, ఆయన ఒక పిచ్చివాడని బెర్లిన్‌కు చెందిన ఒక ఉద్యోగ విరమణ పొందిన వ్యక్తి విమర్శించారు. ప్రభుత్వాన్ని కుదించడం, ఏకపక్షంగా సంప్రదాయవాద విలువలను అమలు చేయడం, స్నేహపూర్వక దేశాలపై వాణిజ్యపరంగా ఒత్తిడి తేవడం వంటి చర్యలతో ట్రంప్ చాలా మంది అమెరికన్ల ఆగ్రహానికి గురయ్యారని... స్టాక్ మార్కెట్లు పతనమయ్యేలా చేశారని నిరసనకారులు మండిపడ్డారు. ఇటు, వేలాది మంది అమెరికన్లు వీధుల్లోకి వచ్చి నిరసన తెలుపుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోత, వాణిజ్య సుంకాలు, పౌర హక్కుల తగ్గింపు వంటి ట్రంప్ విధానాలపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాషింగ్టన్, న్యూయార్క్, హ్యూస్టన్, ఫ్లోరిడా, కొలరాడో, లాస్ ఏంజెలెస్ మరియు ఇతర నగరాల్లో నిరసన ప్రదర్శనలు జరిగాయి. న్యూయార్క్ నగరంలో ఒక మహిళ మాట్లాడుతూ "మా దేశాన్ని కొందరు శక్తివంతులైన, తెల్ల జాతీయులు మరియు నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు శాసిస్తున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. వాషింగ్టన్ నగరంలో వేలాది మంది నిరసనకారులు నేషనల్ మాల్ వద్ద గుమిగూడారు. ప్రపంచవ్యాప్తంగా మిత్రదేశాలను కోల్పోయేలా చేస్తున్న ఈ ప్రభుత్వం దేశానికి నష్టం కలిగిస్తోందని నిరసనకారులు ఆరోపించారు. లాస్ ఏంజెలెస్‌లో ఒక మహిళ 'గెట్ అవుట్ ఆఫ్ మై యుటెరస్' అనే సందేశంతో ట్రంప్ యొక్క గర్భస్రావ వ్యతిరేక విధానాలను నిరసించారు. డెన్వర్ నగరంలో ఒక నిరసనకారుడు 'నో కింగ్ ఫర్ యూఎస్ఏ' అనే ప్లకార్డును ప్రదర్శించారు.

# ఆ దేశం వెరీ డేంజర్...

## అక్కడికి వెళ్లొద్దంటూ తమ పౌరులకు అమెరికా హెచ్చరిక

- అట్లాంటిక్ మహాసముద్రంలో చిన్న దీవుల సమాహారమే బహమాస్
- అక్కడ లైంగిక వేధింపులు, హత్యలు పెరిగిపోయాయన్న అమెరికా
- తమ పౌరులకు తాజా మార్గదర్శకాలు జారీ చేసిన ట్రంప్ సర్కారు



**అమెరికా (ప్రశ్న న్యూస్)** అట్లాంటిక్ మహా సముద్రంలోని కొన్ని చిన్న దీవుల సమాహారమే బహమాస్. ఇది కామన్వెల్త్ దేశం. టూరిజం ప్రధాన ఆదాయ వనరు. ఇక్కడి బీచ్ లు, కోరల్ రీఫ్ లు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటకులను ఆకర్షిస్తుంటాయి. అయితే, బహమాస్‌కు వెళ్లే అమెరికన్లకు నేరాలు, సొర చేపల దాడుల గురించి ట్రంప్ ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని, పరిస్థితి అనుకూలంగా లేకపోతే ప్రయాణాన్ని మానుకోవాలని సూచించింది. బహమాస్‌లో లైంగిక వేధింపులు, హత్యలు పెరిగిపోతున్నాయని అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా న్యూ ప్రావిడెన్స్, గ్రాండ్ బహామా దీవులలోని నసావు, ఫ్రీపోర్ట్ ప్రాంతాలలో నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపింది. ఈ ప్రాంతాల్లోని హోటళ్లు కూడా సురక్షితం కాదని, వ్యక్తిగత భద్రత లేని ప్రదేశాల్లో ఉండకూడదని సూచించింది. సముద్రంలో సొరచేపల దాడులు కూడా ఎక్కువయ్యాయని, ఈతకు, బోటింగ్‌కు వెళ్లేవారు జాగ్రత్త వహించాలని హెచ్చరించింది. అయితే, బహమాస్‌కు వెళ్లేటప్పుడు ఎటువంటి ఆయుధాలు తీసుకువెళ్లరాదని, అలా చేస్తే చట్టపరంగా నేరమని అమెరికా ప్రభుత్వం హెచ్చరించింది. నిబంధనలు అతిక్రమిస్తే విమానాశ్రయంలో కఠిన చర్యలు తీసుకుంటారని, అరెస్టు చేసి జైలు శిక్ష, జరిమానా విధిస్తారని తెలిపింది. ఈ మేరకు అమెరికా ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది.

## ఒక్క డాలర్‌కు 10 లక్షల రియాళ్లు..

# ట్రంప్ దెబ్బకు ఇరాన్ కరెన్సీ కుదేలు



**అమెరికా (ప్రశ్న న్యూస్)** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలతో ఇరాన్ ఆర్థికంగా కుదేలవుతోంది. ఆ దేశ కరెన్సీ రియాల్ భారీగా పతనమైంది. డాలర్‌తో పోలిస్తే రియాల్ విలువ ఏకంగా 10,43,000కు పడిపోయింది. ముమ్ముందు ఇది మరింత క్షీణించే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాతి నుంచి రియాల్‌పై ఒత్తిడి విపరీతంగా పెరుగుతోంది. అమెరికా–ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలే ఇందుకు కారణం. ట్రంప్ తొలిసారి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇరాన్‌పై ఆర్థిక ఆంక్షలు విధించారు. అంతేకాదు, బరాక్ ఒబామా హయాంలో కుదిరిన అణు ఒప్పందం నుంచి కూడా వైదొలిగారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇరాన్‌పై అదే రకమైన ఒత్తిడి కొనసాగిస్తున్నారు. ఇటీవల ఆ దేశంపై భారీగా ఆంక్షలు విధించారు. ఇరాన్ నుంచి చమురు కొనుగోలు చేస్తున్న సంస్థలను లక్ష్యంగా చేసుకున్నారు. అణు ఒప్పందంపై నేరుగా చర్చలకు రావాలంటూ ట్రంప్ ఇటీవల రాసిన లేఖపై ఇరాన్ సానుకూలంగా స్పందించలేదు. దీంతో ఇరాన్‌పై బాంబులు వేస్తామని ట్రంప్ ఓ ఇంటర్వ్యూలో హెచ్చరించారు.

## అల్యూమినియం గిన్నెల్లో వంట చేస్తే

# కిడ్నీ, మెదడు క్యాన్సర్ ముప్పు

- ఏ ఐ ఎం ఎస్ వైద్యులు "ది నేషనల్ మెడికల్ జర్నల్ ఆఫ్ ఇండియా" లో తెలిపారు
- కిడ్నీ జబ్బు బాధితులకు ప్రమాదమే: సీనియర్ నెఫ్రాలజిస్ట్ డా. కె.వి. దక్షిణామూర్తి





**హైద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** ఒకప్పుడు వంటలు చేయాలంటే మట్టి పాత్రలమే ఉపయోగించేవారు. కానీ జనరేషన్లు మారుతున్న కొద్దీ అల్యూమినియం, రాగి, ఇత్తడి, స్టీల్, నాన్‌స్టిక్ వంటి రకరకాల వంట పాత్రలు అందుబాటులోకి వచ్చాయి. అయితే, ఇందులో నూటికి 90 శాతానికి పైగా వంటగదులను అల్యూమినియం పాత్రలు ఆక్రమించేశాయంటే అతిశయోక్తి కాదు. ఇవి అందుబాటు ధరలోనే ఉండటం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు వీటినే ఎక్కువగా వాడుతున్నారు. అన్నం, కూర, పప్పు, రసం ఇలా వంటకం ఏదైనా ఈ అల్యూమినియం గిన్నెలు ఉండాల్సిందే. అంతగా ఇవి మనలో భాగం అయ్యాయి. అయితే ఈ పాత్రలు ఉపయోగించడం వరకు బానే ఉన్నా, ఎంతవరకు రక్షణ అన్నది చాలా మందికి తెలియదు. అయితే ఆరోగ్యం కోసం అల్యూమినియం పాత్రలు వాడకం చాలా ప్రమాదకరమని ప్రాణానికి ముప్పు, రోగాలు తప్పవని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.

### ఈ జబ్బులు ఎటాక్..

సాధారణంగా ఈ లోహానికి శరీర నిర్మాణంలో ఎలాంటి పాత్రా లేదని, అందుకే అధికభాగం మూత్ర విసర్జన రూపంలో బయటికి వెళ్లిపోతుందని అంటున్నారు. కడుపులోకి వెళ్లిన అల్యూమినియంలో 0.01% నుంచి 1% వరకూ జీర్ణకోశం శోషించుకుంటుందని, దీన్ని మూత్ర పిండాలు బయటకు వెళ్లగొడతాయని అంటున్నారు. ఇంతవరకూ బానే ఉన్నా, ఇది కణజాలాల్లో పేరుకునే స్వభావం ఉండటం వల్ల ఎముకలు, మెదడు వంటి అవయవాలు దెబ్బతినే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా దీర్ఘకాల కిడ్నీజబ్బుతో బాధపడేవారికి మరింత ఎక్కువ హాని చేయొచ్చని, క్షయ వ్యాధి వస్తుందని చెబుతున్నారు. దీనికి సంబంధించిన పలు వివరాలను ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కు చెందిన పలువురు నిపుణులు "ది నేషనల్ మెడికల్ జర్నల్ ఆఫ్ ఇండియా"లో ప్రచురించారు. సాధారణ పదార్థాలతో పోలిస్తే, టమాటా, నిమ్మ, చింతపండు వంటి పుల్లటి పదార్థాలతో చేసే వంటకాల్లో అల్యూమినియం ఎక్కువగా కరుగుతుందని అంటున్నారు. ఐరన్, మెగ్నీషియం, కాల్షియం వంటి మూలకాలు శరీర నిర్మాణ ప్రక్రియకు చాలా అవసరం. అయితే శరీరంలో పేరుకుపోయిన అల్యూమినియం ఇటువంటి ఉపయోగకరమైన లోహాలును దెబ్బతీస్తుందని, తద్వారా రక్తహీనత, ఎముక మెత్తబడటం (ఆస్టియోమలేషియా), డయాలిసిస్ ఎన్‌కెఫలోపతి (ఇది దీర్ఘకాలంగా డయాలిసిస్ చేయించుకునే వారిలో వచ్చే సమస్య) అనే నాడీ మండల వ్యాధులకు కారణమవుతుందని హెచ్చరిస్తున్నారు.

### కిడ్నీ జబ్బు బాధితులకు ప్రమాదమే: సీనియర్ నెఫ్రాలజిస్ట్ డా. కె.వి. దక్షిణామూర్తి

దీర్ఘకాలం కిడ్నీజబ్బులతో బాధపడేవారు అల్యూమినియం పాత్రలకు దూరంగా ఉండడమే మేలని హైదరాబాద్ లోని ప్రముఖ ఆసుపత్రికి చెందిన సీనియర్ నెఫ్రాలజిస్ట్ డా. కె.వి. దక్షిణామూర్తి చెబుతున్నారు. వీటిల్లో వండినప్పుడు అల్యూమినియం వంటకాల్లోకి లీక్ అవుతుందని, ఆహార పదార్థాలతో పాటే ఇదీ కడుపులోకి వెళ్తుందని అంటున్నారు. అప్పుడు రక్తంలో అల్యూమినియం మోతాదులు పెరుగుతాయని, కిడ్నీజబ్బు గలవారిలో మూత్రపిండాలు దీన్ని సరిగా బయటకు వెళ్లగొట్టలేలవని, అప్పుడది కణజాలాల్లో, అవయవాల్లో పోగవుతోందని అంటున్నారు. అలా ఎముకల్లో పేరుకుపోతే ఎముకల జబ్బు, ఎముకమజ్జలో చేరుకుంటే రక్తహీనత, నాడీకణజాలంలో పేరుకుంటే డిమెన్షియా వంటి జబ్బులకు దారితీస్తుందని అంటున్నారు. వంటపాత్రలు ఒక్కటే కాకుండా, చాలా రకాల యాంటాసిడ్ మాత్రల్లోనూ అల్యూమినియం ఉంటుంది. కాబట్టి కిడ్నీజబ్బు గలవారు ఇలాంటివి వాడకుండా చూసుకోవాలని సూచిస్తున్నారు.

### క్యాన్సర్ వచ్చే అవకాశం:

మెదడులో అల్యూమినియం మోతాదుకు మించి పేరుకుపోతే "డయాలిసిస్ ఎన్‌కెఫలోపతి' లేదా "డయాలసిస్ డిమెన్షియా" అనే వ్యాధికి గురయ్యే ప్రమాదముందని వైద్య శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ఈ స్థితికి చేరిన వ్యక్తి మాట సరిగ్గా రాకపోవడం, జ్ఞాపకశక్తి మందగించడం, శరీర కదలికల్లో మార్పు, ప్రవర్తనలో తేడా వంటి దుష్ప్రభావాలకు లోనవుతాడని అంటున్నారు.

అంతేకాకుండా అల్జీమర్స్ వ్యాధి, రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులకు కూడా సత్తు కారణమవుతోందని చెబుతున్నారు. వెంటనే వంటల కోసం అల్యూమినియం పాత్రలు ఉపయోగించకుండ నిషేధం చేయాలని కోరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588